
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 04, మే 2025 16 పేజీలు


## ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు



# సంస్థాగతంపై.. కాంగ్రెస్ ఫోకస్



- నేటి నుంచి నియోజకవర్గస్థాయి సమావేశాలు
- ఈనెల 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు
- పార్టీ విధేయులకే పదవులు ఇవ్వాలని డిమాండ్
- ఈనెల 20న ముగియనున్న ఎన్నికల ప్రక్రియ

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై ఫోకస్ పెట్టింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరు గ్యారెంటీ ల అమలుకు అన్ని రకాల చర్యలను చేపట్టింది. అర్హులందరికీ 6 గ్యారంటీలు అందేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్మని పేర్కొంది. ఈ క్రమంలోనే ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ వచ్చింది. కుల గణన కూడా విజయవంతంగా పూర్తి చేసి బలహీన వర్గాల లెక్కలను తేల్చింది. బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసింది. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. బీసీల రిజర్వేషన్స్ కు కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇవ్వాలని ఆందోళనలు కూడా కాంగ్రెస్ పక్షాన జరిగాయి. ఒకదాని తర్వాత ఒకటి పథకాలను అమలు చేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తీరుస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ఇక పార్టీ సంస్థాగతంపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమన్వయకర్తలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించింది. వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాలు కూడా పూర్తి చేశారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెల 20వ సంస్థాగత ఎన్నికలు పూర్తికానున్నాయి. రూపొందించుకున్న షెడ్యూల్ ప్రకారము పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి ఈనెల 10వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి నాయకుల సమావేశాలను నిర్వహించనున్నారు.


# ఎనిమిదేండ్లుగా ఎదురుచూపులే

2 లో..

- కోట్లలో పేరుకుపోతున్న హమాలీ చార్జీల బకాయిలు
- అన్నదాతలకు తప్పని అదనపు భారం
- ఆందోళనలో రైతు కుటుంబాలు

భువనగిరి, ప్రభాతవార్త :

ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలు పడుతున్న వెతలు అన్ని.. ఇన్ని కావు. కంటికి రెప్పలా కాపాడుకుని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి పడరాని పాట్లు పడుతుంటే తెచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తే హమాలీ చార్జీలు అన్నదాతల నెత్తిన పడుతున్నాయి. గత ఎనిమిదేండ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో తూకం వేసిన ధాన్యానికి చెల్లించాల్సిన హమాలీ చార్జీలకు అడ్రస్సు లేకుండా పోయింది. 2017 -18 నుంచి నేటి వరకు హమాలీ చార్జీల చెల్లింపులకు దిక్కు మొక్కు లేకుండా పోయింది. వాస్తవంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తే క్వింటాల ధాన్యానికి హమాలీ చార్జీల కింద ప్రభుత్వం సుమారుగా రూ.5.15 పైసల చొప్పున చెల్లింపులు చేయాల్సి ఉంది. గత ఎనిమిదేండ్లుగా హమాలీ చార్జీలు రైతుల ఖజానాలో జమకు నోచుకోకుండా పోవడంతో హమాలీ చార్జీల కోసం యేండ్ల తరబడి అన్నదాతలు నిరీక్షణలు చేయకతప్పడం లేదు. ఇదిలా ఉండగా ...





# అక్రమ ధాన్యం పట్టివేత

- 7 లారీలు, ఐచర్ వాహనం స్వాధీనం..
- 14మంది కేసు నమోదు

-వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త

3 లో..



## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

16లో...

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మే 4 న ఆదివారం నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్) అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం నీట్ పరీక్ష కేంద్రాలైన దూరాజ్ పల్లి లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ,కళాశాల, ఇమంపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, టి జి ఎస్ డబ్ల్యూ

నల్గొండ. ప్రభాతవార్త .మే 03

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ఎవరు వడదెబ్బకు గురికాకుండా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయదగినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు వడదెబ్బకు గురి కాక ండా జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.



# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

16లో...

# సంస్థాగతంపై కాంగ్రెస్ ఫోకస్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కాంగ్రెస్ పార్టీ బలోపేతం పై ఫోకస్ పెట్టింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆరు గ్యారెంటీ ల అమలుకు అన్ని రకాల చర్యలను చేపట్టింది. అర్హులందరికీ 6 గ్యారంటీలు అందేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. ఈ క్రమంలోనే ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ వచ్చింది. కుల గణన కూడా విజయవంతంగా పూర్తి చేసి బలహీన వర్గాల లెక్కలను తేల్చింది. బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసింది. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది. బీసీల రిజర్వేషన్స్ కు కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇవ్వాలని ఆందోళనలు కూడా కాంగ్రెస్ పక్షాన జరిగాయి. ఒకదాని తర్వాత ఒకటి పథకాలను అమలు చేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తీరుస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ఇక పార్టీ సంస్థాగతంపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమన్వయకర్తలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించింది. వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాలు కూడా పూర్తి చేశారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈనెల 20వ సంస్థాగత ఎన్నికలు పూర్తికానున్నాయి. రూపొందించుకున్న షెడ్యూల్ ప్రకారము పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి ఈనెల 10వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి నాయకుల సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ బాధ్యులు సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సమన్వయకర్తలు కూడా సమావేశాలకు హాజరు కానున్నారు. జిల్లాస్థాయి సమావేశాలలో బ్లాక్ అధ్యక్షుల ఎంపికపై సమన్వయకర్తలు చర్చించారు. నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఇక ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు నియోజకవర్గస్థాయి సమావేశాలను నిర్వహించి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవులు ఆశిస్తున్న వారి పేర్లను సేకరించి సమావేశంలో చర్చించనున్నారు. ఆ తర్వాత 13వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండల స్థాయిలో నాయకుల సమావేశాలు నిర్వహించి గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న వారి పేర్లను సేకరించనున్నారు. అంతేకాకుండా ముఖ్య నాయకులతో చర్చించనున్నారు. జిల్లా, బ్లాక్ అధ్యక్ష పదవులకు ముగ్గురి పేర్లను, మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు ఐదుగురు పేర్లను సేకరించి పార్టీ అధిష్టానానికి ప్రతిపాదించనున్నారు. గ్రామస్థాయిలో పార్టీ అధ్యక్షుల ఎన్నిక మాత్రం ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు. పోటీలు పడకుండా సమన్వయంతో గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నిక జరుపుకోవాలని అధిష్టానం సూచించింది. జిల్లా బ్లాక్ మండల స్థాయి అధ్యక్ష పదవులకు ఆశావాహులు ఎక్కువగానే ఉన్నారు. అవకాశం కోసం కొంతకాలంగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేసేవారు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వము అధికారంలో ఉండడంతో పదవులను దక్కించుకోవాలని యోచిస్తున్నారు. రాష్ట్ర పార్టీ అధిష్టానం కూడా వరుస ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ పదవులను భర్తీ చేసే కార్యక్రమం పై ఫోకస్ పెట్టింది. గ్రామపంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, తదితర ఎన్నికలు వరుసగా జరిగే అవకాశం ఉండడంతో సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే పార్టీని కూడా బలోపేతం చేసి స్థానిక సంస్థలు ఎన్నికలకు సమాయత్తం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్టానం అడుగులు వేస్తూ నిర్ణయాలు తీసుకుంది. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీపడే నేతలు ఎక్కువగానే ఉన్నట్లు సమాచారం. నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా గుమ్మల మోహన్ రెడ్డి, నాయకులు కొండేటి మల్లయ్య, ఉన్న కైలాస్ నేత, చనగాని దయాకర్ తదితరులు పదవిని ఆశిస్తున్న వారి జాబితాలో ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు వారు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన వారికి మాత్రమే పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరిన వారికి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మొదటినుంచి పార్టీని అట్టిపెట్టుకొని నమ్ముకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న వారికి పదవులు ఇవ్వాలని అభిప్రాయపడుతున్నారు. సూర్యాపేట జిల్లాలో అధ్యక్ష పదవి కోసం ఐదుగురు నేతలు ప్రధానంగా పోటీ పడుతున్నారు. చకిలం రాజేశ్వరరావు, తండు శ్రీనివాస్ యాదవ్, అన్నేపర్తి జ్ఞాన సుందర్, ప్రస్తుతము అధ్యక్షుడుగా కొనసాగుతున్న చెవిటి వెంకన్న యాదవ్ పోటీ పడుతున్నారు. అంతేకాకుండా టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కూడా డిసిసి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాల బోగట్ట. నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి వచ్చింది. సమన్వయకర్తలు కూడా అందరినీ సమన్వయపరుస్తూ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నారు. ఇక్కడ కూడా పార్టీ నేతల్లో మనస్పర్ధలు ఏర్పడకుండా నచ్చజెప్పి ఎన్నికలు జరిపేలా చూస్తున్నారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు సమన్వయకర్తలుగా మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, సీనియర్ కాంగ్రెస్ నేత నజీర్ అహ్మద్, మరో ఎమ్మెల్యే మురళి నాయక్ కొద్దిరోజులుగా రెండు జిల్లాలలో సమావేశాలు నిర్వహించి డిసిసి అధ్యక్ష పదవులను ఆశిస్తున్న వారి వివరాలను సేకరించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి జాబితాలో పేర్కొన్న వారి పేర్లను ప్రతిపాదించనున్నారు. ఈనెల 20 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వించి జాబితాలను టీపీసీసీకి పంపాల్సి ఉంది. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికాబద్ధంగా పక్కా కార్యాచరణతో ముందుకు సాగుతుంది. గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉన్నప్పుడే రాష్ట్రస్థాయి వరకు పటిష్టంగా ఉంటుందని అభిప్రాయంతో ఎప్పుడూ నిర్వహించేలా పార్టీ సంస్థ గత ఎన్నికల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండడంతో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరుతున్న వారి సంఖ్య పెరిగింది. గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ లో చేరిన వారంతా తిరిగి కాంగ్రెస్లోకి వలస కట్టారు. దీంతో పదవులను ఆశించే వారి సంఖ్య పెరిగింది. అందుకే రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానము సమన్వయకర్తలను ఎంపిక చేసి సమావేశాలను నిర్వహించి సమన్వయంతో సంస్థ గత ఎన్నికలు జరిపించేలా చర్యలు తీసుకుంది.

# ఎనిమిదేండ్లుగా ఎదురుచూపులే

**-కోట్లలో పేరుకుపోతున్న హామాలీ చార్జీల బకాయిలు**

**-అన్నదాతలకు తప్పని అదనపు భారం**

**-ఆందోళనలో రైతు కుటుంబాలు**

భువనగిరి, ప్రభాతవార్త :

ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలు పడుతున్న వెతలు అన్ని .. ఇన్ని కావు. కంటికి రెప్పలా కాపాడుకుని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి పడరాని పాట్లు పడుతుంటే తెచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తే హమాలీ చార్జీలు అన్నదాతల నెత్తిన పడుతున్నాయి. గత ఎనిమిదేండ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో తూకం వేసిన ధాన్యానికి చెల్లించాల్సిన హమాలీ చార్జీలకు అడ్రస్సు లేకుండా పోయింది. 2017 -18 నుంచి నేటి వరకు హమాలీ చార్జీల చెల్లింపులకు దిక్కు మొక్కు లేకుండా పోయింది. వాస్తవంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేస్తే క్వింటాల ధాన్యానికి హమాలీ చార్జీల కింద ప్రభుత్వం సుమారుగా రూ.5.15 పైసల చొప్పున చెల్లింపులు చేయాల్సి ఉంది. గత ఎనిమిదేండ్లుగా హమాలీ చార్జీలు రైతుల ఖజానాలో జమకు నోచుకోకుండా పోవడంతో హమాలీ చార్జీల కోసం యేండ్ల తరబడి అన్నదాతలు నిరీక్షణలు చేయకతప్పడం లేదు. ఇదిలా ఉండగా ... ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 2019 -20 సంవత్సరంలో ధాన్యాన్ని తూకం వేసినందుకు గాను హామాలీ చార్జీల కింద 9.45కోట్లు, 2020 -21లో 9.96 కోట్లు, 2021 -22లో 8.85కోట్లు, 2022 -23లో 8.46కోట్లు, 2023 -24లో 9.25 కోట్లు, 2024 -25వ సంవత్సరంలో ధాన్యాన్ని తూకం వేసినందుకు రైతుల ఖాతాలో హామాలీ చార్జీల కింద 10.50కోట్ల చొప్పున రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 2017 -18 ఖరీఫ్ సీజన్ నుంచి 2023 -24 రబీ సీజన్ వరకు రూ.36,22,895 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు గాను ప్రభుత్వం రైతులకు 6,234,91,26,431లు రైతులకు చెల్లింపులపు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణను చేపట్టినందుకు కమీషన్ రూపకంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు 91,07,69,139లు చెల్లింపులు చేపట్టినప్పటికి నిత్యం సమస్యల లొగిళ్ళల నడుమ కంటికి రెప్పలా కాపాడుకుని అమ్ముకున్న ధాన్యానికి యేండ్ల తరబడి హమాలీ చార్జీల చెల్లింపులకు అధికారులు దృష్టి సారించకపోతుండడంతో రైతు కుటుంబాల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా 2017 -18 ఖరీఫ్లో 1,15,700ల మెట్రిక్ టన్నులు రబీ సీజన్లో 2,05,581 మెట్రిక్ టన్నులు, 2018 -19 ఖరీఫ్ సీజన్లో 1,69,499, రబీ సీజన్లో 2,04,845లు, 2019 -20 ఖరీఫ్ సీజన్లో 1,89,822 మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 3,18,346 మెట్రిక్ టన్నులు, 2020 -21 ఖరీఫ్ సీజన్లో 2,02,668 మెట్రిక్టన్నులు, రబీ సీజన్లో 4,23,622 మెట్రిక్ టన్నులు, 2021 -22 ఖరీఫ్ సీజన్లో 2,83,054 మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 2,05,451 మెట్రిక్ టన్నులు, 2022 -23 ఖరీఫ్ సీజన్లో 2,83,133 మెట్రిక్ టన్నులు, రబీ సీజన్లో 4,04,349 మెట్రిక్టన్నులు, 2023 -24 ఖరీఫ్ సీజన్లో 2,65,197 మెట్రిక్టన్నులు, రబీ సీజన్లో 3,51,623 మెట్రిక్ టన్నుల ధన్యాన్ని ఖరీదు చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నా నేటికి ఏ ఒక్క రైతుకు ప్రభుత్వం నుంచి హమాలీ చార్జీలు చెల్లించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం జిల్లాలో క్వింటాల ధాన్యం తూకం వేసినందుకు హామాలీ చార్జీల కింద రూ.50ల చొప్పున అన్నదాతలు చెల్లిస్తున్నా అధికారుల నుంచి కనికరం కరువైంది.

# వయోవృద్ధుల శేష జీవితం ఆనందం కోసమే టాస్కా కృషి

రాజాపేట, మే 3 ప్రభాతవా ర్త

వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను, ప్రయోజనాలను అందించి, వయోజనులు తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపేలా చూడాలన్నదే టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ) ఆశయమని జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్రారెడ్డి, అధ్యక్షులు బల్ల దామోదర్ లు అన్నారు. శనివారం రాజపేట పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు, నరసాపురం గ్రామాల



వయోజనులతో కలిసి టాస్కా ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బల్ల దామోదర్, రాపోలు రామచంద్ర రెడ్డిలు మాట్లాడుతూ త్వరలో టాస్కా గ్రామ కమిటీలను వేస్తామని, సేవే లక్ష్యంగా నిస్వార్థంగా పనిచేసే వారికి కమిటీలో ప్రాధాన్యం ఉంటుందన్నారు. పుట్టగూడ (తండ ) గ్రామ పంచాయతీ ఆవరణలో తల్లిదండ్రుల వయో వృద్ధుల సంరక్షణ చట్టం, నియమావలి, అవగాహనా కార్యక్రమం ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ మాడోతూ రాములు, తాజా మాజీ ఉపసర్పంచ్ భూక్య మన్ చ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. నర్సాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమం లో, తాజా మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి, సభ్యులు బొంగోని కరుణాకర్, చిదు రుప్పల సుధాకర్ రెడ్డి, యెమ్మ శ్రీను,తుమ్మ భరత్ తదితరులు పాల్గొన్నారు.టాస్క నుండి, జిల్లా కౌన్సిలర్ రాపోలు రామచంద్ర రెడ్డి, బల్ల దామోదర్ పాల్గొన్నారు. కొనిరెడ్డిచెర్వు గ్రాామ లో జరిగిన కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ చెరుకు విజయ కనకయ్య, తాజా మాజీ ఉప సర్పంచ్ పండుగ పెద్దులు, గ్రామ పెద్ద లు, కర్రె కృష్ణ, గాదె శివ్వయ్య, యువకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు.

# హాసిని కి అంబేద్కర్ యూత్ సత్కారం

రాజాపేట, మే 3 ప్రభాతవార్త

రాజపేట మండల స్థాయిలో ఎస్ఎస్సి 2024 25 సంవత్సరంలో రెండవ ర్యాంకు దక్కించుకున్న రాజపేట వాసి చింతల హాసిని కి శనివారం రాజపేట అంబేద్కర్ యూత్ ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. పేద కుటుంబానికి చెందిన చింతల శ్వేత సత్యనారాయణ కుమార్తె అయిన హాసిని అత్యుత్తమ ర్యాంకు పొందడం సంతోషకరమైన విషయం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘం 548



మార్కులతో మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నట్లు తెలిపారు. లక్ష్యసాధనలో ముందుకెళ్లాలని కోరుకుంటూ విద్యలో రాణించిన వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్యాల భరత్ కుమార్, ఉపాధ్యక్షులు చింతల సాయికుమార్, ప్రధాన కార్యదర్శి కూతురు వినయ్, కోశాధికారి గొల్లపల్లి రాజు, కార్యదర్శి దేవి ప్రశాంత్, మాజీ అధ్యక్షులు చింతల దేవదాసు, ఎర్రగోకుల హనుమంతు, గొల్లపల్లి శ్రీనివాస్, శ్రీరాముల ప్రశాంత్, చింతల మధు, చింతల గణేష్, మ్యాదరి శ్రీకాంత్, లవన్ తదితరులు సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో చేరండి

రాజాపేట, మే 3 ప్రభాతవార్త

చల్లూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100!! ఫలితాలు సాధించడంతో వారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. శనివారం పాఠశాల ఆవరణలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయుల కృషి, పట్టుదల ఉత్తమ ఫలితాల సాధనకు దోహదం చేసిందని ప్రధానోపాధ్యాయులు వసంత అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ భీమగాని కవిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా నాణ్యమైన విద్య కొరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేశ్, వీరభద్రం, నాందేవ్, కృష్ణవేణి, సారంగపాణి, వినయ్ కుమార్ లు పాల్గొన్నారు. గ్రామంలో ప్రజల నుండి

# అక్రమ ధాన్యం పట్టివేత-7 లారీలు, ఐచర్ వాహనం స్వాధీనం..

### 14మంది కేసు నమోదు

**-వివరాలు వెల్లడించిన డిఎస్పి రాజశేఖర్‌రాజు**

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*





అంధ్రా నుండి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వాడపల్లి మీదుగా మిర్యాలగూడ ప్రాంతానికి తరలిస్తున్న సన్న ధాన్యాన్నివాడపల్లి పోలీసులు పట్టుకున్నారు. శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో డిఎస్పి రాజశేఖర్‌రాజు అక్రమ ధాన్యం పట్టివేత కేసు వివరాలను వెల్లడించారు. అంధ్రాలోని నరసరావుపేట, ప్రకాశం, ఒంగోలు జిల్లాల నుండి ఈ ధాన్యం మిర్యాలగూడ వైపుతరలిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తున్న మద్దతు ధర, అదే విధంగా బోనస్‌పొందేందుకు అంధ్రాకు చెందిన కొంతమంది దళారులు ఆ ప్రాంత రైతులను మోసం చేసి ఇక్కడికిధాన్యాన్ని రవాణి చేస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. గత 15 రోజుల క్రితమే ధాన్యాన్ని నియంత్రించేందుకు ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినప్పటికీ అక్రమ మార్గంలో తెలంగాణలోకి ప్రవేశిస్తున్నట్లు చెప్పారు.ఇప్పటికే 100కు పైగా లారీలను బార్డర్ నుంచి వెనక్కి పంపినట్లు తెలిపారు. నిఘా పెంచడంతో 8 లారీలతో పాటుఐచర్ వాహనంలో తరలిస్తున్న ధాన్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. వాటిని స్వాధీనం చేసుకొని 14మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సన్న ధాన్యం కొనుగోలు సీజన్ ముగిసే వరకు తనిఖీలను ముమ్మరం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రూరల్ సిఐ పిఎన్‌డి ప్రసాద్, ఎస్‌ఐలు మల్లికంటి లక్ష్మయ్య, శేఖర్, సైదులు, కె.సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి జనసేన సన్మానం



*నేరేడుచర్ల మే 3 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవి పదవ తరగతి లో564 మార్కులు సాధించి ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో మూడవ ర్యాంకు, మండలంలో ప్రధమ ర్యాంకు సాధించడం పట్ల శనివారం నేరేడుచర్ల లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సన్మానించి 4వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ సందర్భంగాహుజూర్ నగర్ నియోజకవర్గజనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రణవి కార్పొరేట్ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు, ఆమె ఉన్నత విద్యకు ఉపయోగపడే విధంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల కి సహాయం చేయడం సమాజం లో చదువు కు ఉన్న ప్రాధాన్యత కు గుర్తింపు అని పేర్కొన్నారు, ప్రణవి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి భవిషత్ లో ఎంతో మందికి ఆదర్శంగాఉండాలని కోరారు,ఈ జనసేన వీరమహిళలు సరికొప్పుల విజయలక్ష్మి ‌ ్మ, వరమ్మ, రవి జనసైనికులు సాయిచరణ్, చందు, కొమ్మరాజు శ్రీను, ప్రసాద్, అంజి, రవి, అర్జున్, సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, దేవిరెడ్డి నాగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు , లయన్స్ క్లబ్ సభ్యులు జనసైనికులు, పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి సన్మానం



*నేరేడుచర్ల మే 3 ప్రభాతవార్త*

పదవ తరగతి ఫలితాల్లో 561 మార్కులు సాధించిన నేరేడుచర్ల కు చెందిన విద్యార్థి కందిబండ వేదాస్వరూప్ ను శనివారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఈ వనితా క్లబ్ అధ్యక్షురాలుగరిణె జ్యోతిజిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష ్మణ్ , వాసవి మాత జిల్లా పారాయణల ఇన్ చార్జి కందిబండ వాసంతి, జిల్లా సాంప్రదాయాల ఇన్ చార్జ్ విరవెల్లి శ్రీలత జోన్ చెర్మన్ గెల్లి లక్షి నర్సింహ్మారావు, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ గెల్లి లక్షి ్మ ప్రసన్న మాజీ అధ్యక్షుడు వుటుకు రి నటరాజు పాలువాయిగోపాలకృష్ణ కట్టమురి విజయ కంది బండ శైలజ రేపాల ఉర్మిల విద్యార్థి తల్లిదండ్రులు కందిబండ సురేష్, నర్మద తదితరులు

## మోటార్ బైక్ దగ్ధం

*చింతపల్లి,3మే,ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వ్యక్తులు మోటార్‌సైకిల్ వాహనాన్ని దగ్ధం చేసిన ఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం క్రిష్టరాయనిపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీరాములు పల్సర్ బైక్‌ను తన పనులు ముగించుకొని గ్రామంలోని గ్రామపంచాయతీ ముందు రోజుమాదిరి గానే పార్కింగ్ చేశారు. ఇంట్లో నిద్రిస్తుండగా,రాత్రి ఒంటిగంట సమయంలో తన తండ్రి మోర రామచంద్ర బహిర్భూమికి వెళ్దామని బయటకు రాగా, గ్రామ పంచాయతీ ముందు నిలిపి ఉంచిన అతని పల్సర్ బైక్ మంటల్లో కాలిపోతుండగా దగ్గరికి వెళ్లి చూసి వెంటనే అతను మంటలను ఆర్పివేశాడు.తన వాహనంను తగలబెట్టిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి,దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ యాదయ్య తెలిపారు.

## పశువులతో నిత్యకృతమైన ప్రమాదాలు

*మునగాల మే 3 ప్రభాతవార్త*



ఎన్ హెచ్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై పశువులతో ప్రమాదాలు నిత్య కృత్యమ వుతున్నాయి. వివరాల్లోకెళ్తే వేసవికాలం కావడంతో గేదెలను పశువుల మేతకు వదిలిపెట్టడం జరుగుతుంది. కాపలాదారులు లేకపోవడంతో సాయంత్రం వేళలో దారితప్పి రహదారులపై సంచరించిన విషయం తెలిసింది. ఈ నేపథ్యంలో గేదెలు రోడ్లపైకి రావటంతో రాత్రి వేళల్లో వాహనదారులకు కనపడక ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని పలువురు తెలుపుతు న్నారు. ఒకపక్క అధికారులు రైతులు కోసం ప్రకటనలు చేస్తున్నప్పటికీ పశు యజమానులు పట్టించుకోకపోవడంతో ప్రమాదంలో తప్పడం లేదు. ఇదిలా ఉంటే ఈ ప్రమాదంలో పశువులు మృతి చెందడంతో పాటు పలువురు వాహనదారులు గాయాలతో క్షతగాత్రులుగా మారడం జరుగు తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్లపై పెట్రోలింగ్ ఏర్పాటు చేయడంతోపాటుప్రమాదాలుజరగకుండాచూడాలనిప్రజలు కోరుకుంటున్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక అభిషేకాలు

*నేరేడుచర్ల మే 3 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీరాముడి జన్మ నక్షత్రం పునర్వస్ నక్షత్రం సందర్భంగా శనివారం ఆలయ పూజారి ఆమంచి ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకాల అనంతరం దేవతామూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణరావు, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, నిమ్మగడ్డ సుబ్బారావు,కొణతం చిన్న లచ్చిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, జెట్టి వెంకన్న, వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి, చిన్నపల్లి శ్రీనివాస్, కందిబండ రవి, భరత్, కొణతం విజయలక్ష్మి ్మ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, పొనుగోటి శోభ, నీలిమ, రత్తమ్మ, చైతన్య, కవిత తదితరులు పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు


## తాళం వేసిన ఇంట్లో చోరీ

*డిండి మే 3, ప్రభాతవార్త*

ఇంటి తాళం పగలగొట్టి బంగారుఆభరణాలు చోరీ చేసిన ఘటన డిండి మండలకేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డిండి గ్రామానికి చెందిన కాసుల వెంకటేశ్ చారి కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 30న శుభకార్యానికి తవక్లాపూర్ వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి గుర్తుతెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో ఉన్న సుమారుగా 3.5 తులాల బంగారం అప హరణకు గురైందని గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు. మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిండి హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు.

## టీయూడబ్ల్యూజే 143 జిల్లా కార్యదర్శిగా మల్లేష్ యాదవ్

*చిట్యాల రూరల్, మే 03, ప్రభాతవార్త*



:తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) 143 నల్గొండ జిల్లా కార్యదర్శిగా చిట్యాల పురపాలికకు చెందిన చిరబోయిన మల్లేష్ యాదవ్ ఎన్నికయ్యారు. నల్లగొండలో జరిగిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయనను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన యూనియన్ నాయకులకు, బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి

*అడ్డగూడూరు, మే 03, ప్రభాతవార్త:*

విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన రైతు చిర్రబోయిన ప్రహల్లాద పాడి గేదె శనివారం ఉదయం గ్రామ శివారులో మేత మేస్తూ ఇటీవల ఈదురు గాలులకు తెగిపడి ఉన్న సర్వీస్ తీగలు తాకి విద్యుదాఘాతంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈ గేదేవిలువ రూ.80వేలు ఉంటుందని రైతు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

*డిండి, మే 3, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చెరుకుపల్లి పెద్దతండ గ్రామపంచాయతీ కి చెందిన కాట్రావత్ ఠాక్రు ద్విచక్ర వాహనం పైన చెరుకుపల్లి ఊర్లో నుంచి పెద్దతండ గేట్ దగ్గరికి వస్తుండగా దేవరకొండ నుండి అచ్చంపేట వెళ్తున్న స్విఫ్ట్ మారుతి కార్ ఢీకొట్టింది. దీంతో కావడంతో కాటావత్ టాక్రు కుడికాలు ఫ్యాక్చర్ కావడంతో వెంటనే మెరుగైన చికిత్స కోసం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కాట్రావత్ టాక్రూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ కృష్ణ తెలిపారు.

## లిఫ్టుపై పడి ఒకరు మృతి

*చౌటుప్పల్, మే 3 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో ఓ వ్యక్తి లిఫ్టుపై పడి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి భార్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా ఇరుకులం మండలం తిమిడితపాడు గ్రామానికి చెందిన సిరిగిరి శ్రీరామమూర్తి(39) భార్య, కుటుంబ సభ్యులతో కలిసి గత 15 ఏళ్ల నుంచి చౌటుప్పల్‌లో నివాసం ఉంటూ దివీస్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నాడు. గత వారం రోజుల క్రితం వేసవి సేలవులు కావడంతో భార్య పిల్లతతో కలిసి సొంత ఊరికి వెళ్లారు. శుక్రవారం రాత్రి ఇంటి యజమాని ఇంటికి భోజనం కోసం వెళ్లి తిరిగి ఇంటికి వెల్తున్న సమయంలో లిఫ్టు డోర్ నొక్కాడని, ప్రమాదవశాత్తు లిఫ్టు తాను నిల్చున్న నాలుగో ఫ్లోర్‌కు రాకముందే లిఫ్టు డోర్‌ను బలవంతంగా తెరిచి అడుగు ముందుకు వేయడంతో ప్రమాదవశాత్తు ఒక్క సారిగా లిఫ్టుపై పడిపోయాడు. వెంటనే పెద్ద శబ్దం రావడంతో ఇంటి యజమాని సమీపంలో ఉన్న వారు వెళ్లి చూడగా లిఫ్టుపై పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలిపారు. తన భర్త ప్రమాదవశాత్తు లిఫ్టుపై జారిపడి మృతి చెందాడని మృతుని భార్య ప్రశాంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నారు.

## విప్రో కంపెనీలో కిట్స్ విద్యార్థుల ఎంపిక

*కోదాడ, మే 3, (ప్రభాతవార్త):*



చెన్నై కు చెందిన విప్రో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థానిక కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలకై జరిపిన నియామకాలలో కళాశాలకు చెందిన 23 మంది సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాంధీ శనివారం తెలిపారు. సెలెక్ట్ అయిన వారికి వార్షిక వేతనం 2.4 లక్షలు ఉంటుందని కంపెనీ హెచ్ఆర్ సాయిబాబు, గోకులనాథ్ మరియు విద్య సాగర్ లు తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ , డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు లు అభినందించారు. అదేవిధంగా ప్రాంగణ ఎంపికలకు సెలెక్ట్ కావడానికి కృషి చేసిన ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఏజాజ్ మరియు అధ్యాపక మిత్రులను అభినందించారు

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3*

నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతుల నూతన గృహప్రవేశం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమానికి హాజరైన నార్కెట్‌పల్లి మండల మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్ఛాలను అందజేసి శేభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా నాయకులు బండా సాగర్ రెడ్డి గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, నాయకులు సట్టు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, సంపత్ తరిదరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3*

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన కట్టంగూరు మండలానికి చెందిన గోగు బాల సైదులు మృతి పట్ల సంతాపం తెలిపారు మండల నాయకులు. శనివారం ఆయన నివాసానికి వెళ్ళిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి మరియు స్థానిక నాయకులు సైదులు చిత్రపటానికి పూల మాలలు వేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో చెరువుగట్టు గ్రామ శాఖ అధ్యక్షులు వారాల రమేష్ గారు మల్గ శంకర్ గారు భీంపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3*



నకిరేకల్ నియోజక వర్గ శాసన సభ్యులు వేముల వీరేశం పుష్ప నూతన గృహ ప్రవేశం సందర్భంగా శనివారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం లో నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి నాయకులు పల్లె నరేందర్ రెడ్డి తదితర నాయకులు కలిసి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

## కళాశాలలో విద్యార్థుల నమోదుకు కృషి చేయాలి



*నడిగూడెం, మే 3, (ప్రభాతవార్త):*

నడిగూడెం కే ఎల్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న సౌకర్యాలు విద్యావకాశాలను గ్రామాలలో ప్రచారం చేస్తూ వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల నమోదుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డి విజయ నాయక్ కోరారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన అధ్యాపకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఇంటర్లో నడిగూడెం కళాశాల జిల్లాలోనే ఇంటర్ ఫలితాల్లోమొదటి స్థానం సాధించిందని, విషయాన్ని 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు తెలియపరుస్తూ కళాశాలలో చేరేలా వారిని ప్రోత్సహించాలన్నారు. కళాశాలలో నాలుగు సాధారణ గ్రూపులతో పాటు ఆరు వృత్తివిద్యా కోర్సులలో విద్యార్థుల నమోదుకు దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కళాశాల ఆవరణలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని 100!! శాతం ఫలితాలు సాధించాలని కోరారు. సమావేశంలో అధ్యాపకులు జాన్ పాషా ,శ్రీధర్, మహేష్ కృష్ణ, నాగరాజు, ఉపేందర్, వెంకటేశ్వరరావు, మదారు ఈశ్వర్ ,ధనుంజయ్ ,మనీ శైలజ, రవి వర్మ పాల్గొన్నారు.

## ప్రత్యేక తరగతుల నిర్వహణ



*నడిగూడెం, మే 3, (ప్రభాతవార్త):*

ఇంటర్ బోర్డు కమిషనర్ , జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారము ఇంటర్మీడియట్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి. విజయ నాయ క్ కోరారు. ఈనెల 21 వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సబ్జెక్టు లెక్చరర్లు విద్యాబోధన చేస్తూ ఫెయిల్ అయిన విద్యార్థులను అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు పాల్గొన్నారు.

## సంఘటనసంరచన కమిటీ ఎన్నిక



*నడిగూడెం, మే 3, (ప్రభాతవార్త):*

మండల కేంద్రం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో సంఘటన సంరచన సమావేశంలో నడిగూడెం మండలం కమిటీ ని శనివారం మండల ప్రభారీ, రాష్ట్ర నాయకులు మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు బండారు వీరబాబు అధ్యక్షత వహించారు. కమిటీ సభ్యులు గా బిక్షం రెడ్డి, గురవయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, చిలక బాలకృష్ణ, శోభ రాణి, ఉపేందర్, గోపాలకృష్ణ, గురుస్వామి, మేకల గౌరమ్మ, బండారు రవి, గట్టి కొప్పుల గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కమిటీ నిర్వహించాల్సిన బాధ్యతలను వివరించారు.

## కోదాడ వార్త



## బిజెపి నాయకుల సంతాపం



*నడిగూడెం, మే 3, (ప్రభాతవార్త):*

మండలంలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన రౌతు వెంకటేశ్వరరావు మృతి చెందడంతో శనివారం బిజెపి నాయకులు సంతాపం తెలిపారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర నాయకులు బూర మన్సూర్ గౌడ్, బొలిశెట్టి కృష్ణయ్య, వీరబాబు, బిక్షం రెడ్డి, గురువయ్య, బాలకృష్ణ, నాగరాజు, గోపిరెడ్డి, గురు స్వామి, గోపాలకృష్ణ, ఉపేందర్, నరేష్ తదితరులు సంతాపం తెలిపారు.

## ఉత్తమ పడిపూజ ఆలయంగా అనంతగిరి అయ్యప్ప ఆలయానికి అవార్డు



*అనంతగిరి మే 03 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలో హనుమంతుడి కొండపై తెలంగాణ మినీ శబరిమల గా పేరుగాంచిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయానికి అరుదైన గౌరవం లభించింది. శనివారం హైదరాబాదులోని కొత్తపేట బాబు జగజీవన్ రావు భవన్లో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణఏర్పాటుచేసిన జాతీయ ఉత్తమ అవార్డుల పురస్కారం కార్యక్రమంలో అనంతగిరి హనుమంతుడి కొండపై వెలసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయానికి జాతీయ ఉత్తమ అవార్డును అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అయ్యప్ప ఆలయాల్లో నిర్వహించే పడిపూజ, హోమాల అమలులో అనంతగిరి అయ్యప్ప ఆలయం ముందంజలో ఉండడంతో జాతీయ అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కమిటీ వారిచే మోమెంటో తోపాటు అవార్డును అందజేసినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ప్రకటన ద్వారా తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఆలయానికి అవార్డు లభించడం ఆనందంగా ఉందన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి జాతర తేది ఖరారు

*అనంతగిరి మే 03 ప్రభాత వార్త :*



మండల పరిధిలోని పాత గోల్ తండా గ్రామ సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి జాతర ఈనెల 31 జూన్ 1,2వ తారీకు ఖరారు చేసినట్లు కమిటీ సభ్యులు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగేయి ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయాన్ని జాతర సమయంలో విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో బానోతు రవిచంద్ర, బానోతు నాగ, సైదులు, సేవ్య, వస్త్రం, హనుమ, వేణు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

బీబీనగర్,మే3 (ప్రభాతవార్త):
బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ ప్రాంగణంలో శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను వేదం పండితులు నేరెళ్లపల్లి ఆంజనేయ శర్మ,నేరెళ్ల కృష్ణ మూర్తిల వేద మంత్రోచ్చారణలతో అత్యంత వైభోపేతంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు.అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన స్వామివారి అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామ స్థాయి జైనపల్లి ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు మందుగుల చంద్ర శేఖర్ గుప్తా,మాజీ సర్పంచులు తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేందర్ రెడ్డి,మొరిగాడి బాలమల్లేష్



గౌడ్,బీజేపీ మండల కోశాధికారి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దూడల మధు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సోం శ్రీనివాస్,నాయకులు కోమటిరెడ్డి భూపాల్ రెడ్డి,తమగొండ బాలపోచయ్య,మొరిగాడి చంద్రమౌళి గౌడ్,కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి,నక్కిర్తి గణేష్,గొట్టిముక్కుల గోపాల్ చారి,రామిడి సుమంత్ రెడ్డి, తంతరపల్లి అమరలింగం గౌడ్,బెజ్జంకి అమరేందర్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్,మైలారం మహేష్,యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న సమ్మె నోటీసులు అందజేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

రామన్నపేట, మే3 (ప్రభాతవార్తాకార్మికుల హక్కులను
కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీవో కు ముందస్తు నోటీసు గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి శనివారం అందించారు.ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ దశబ్ద కాలంగా కార్మికులు అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4లేబర్ కోడ్ లు తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుందని,గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. వేసవి కాలంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఒక్క పూట పని చేయాలనే ఉత్తరువును



అమలుచేయాలని ,20న జరిగే దేశ వ్యాపిత సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బందెల బిక్షం, మండల కార్యదర్శి నకిరేకంటి రాము,మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, బొడ్డు సాలయ్య, ఉప్పునూతల నరసింహ, కంకలహరీష్,జినక లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పరి రక్షించుకోవాలి

తుంగతుర్తి. మే ప్రభాతవార్తాభారత
రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలనిఅని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొత్తగూడెంలో గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ ప్రారంభించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రంలో అమిత్ షా మాట్లాడిన మాటలకు నిరసనగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని దేశమంతా చేపట్టడం జరుగుతుందని ఉన్నారు. గ్రామ గ్రామాన నిరసనలు వ్యక్తం చేయడం జరుగుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షి ంచుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మాచర్ల అనిల్, పూసపల్లి బిక్షం , మారోజు అంజ య్య,కొమరవెల్లి ,కాసర్ల గణేష్ ,పరుశరాములు, సృజన్ ,కొండరాజు ,రవి ,రాకేష్ ,చిరంజీవి ,మల్లేష్, నాగరాజు, మల్లేష్ ,రాంబాబు ,మధు సుదర్శన్ , సందీప్,తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

భువనగిరి రూరల్ మే 03 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామానికి చెందిన గుండెగల్ల ఆంజనేయులు శనివారం మరణించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాఖల శ్రీనివాస్ తన వంతు సహాయముగా మృతుడి కుటుంబ సభ్యులకు 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు



## బస్టాండ్ ఆవరణలో ఏటీఎం సేవలు అందించాలి

మోత్కూర్ మే 3 ప్రభాతవార్త
మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఏటీఎం సేవలను ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బయని రాజు కోరారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గతంలో ప్రైవేట్ సంస్థకు చెందిన ఏటీఎం కొద్ది నెలలు కొనసాగించారని ప్రస్తుతం ఆ ఏటీఎం సేవలు నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని



తెలిపారు. దూర ప్రాంతాల నుండి మరియు ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ప్రజలు వ్యాపార వర్గాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బస్టాండ్ ఆవరణలో ఎస్ బి ఐ బ్యాంక్ ఎటిఎం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు వెంటనే స్పందించి ఏటీఎం ఏర్పాటుకు సహకరించాలని బయని రాజు కోరారు.

## ధాన్యాన్ని తూకం వేయడంలో ప్రభుత్వం విఫలం

గుండాల ,మే 3 ప్రభాతవార్త:
ధాన్యాన్ని తూకం వేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్త ఆరోపించారు. శనివారం ఆయన విలేకరులతోమాట్లాడారు .ప్రభుత్వం ఒకవైపు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని చెబుతుండే తప్ప సకాలంలో తూకాలు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండకు ఎండుతూ వానకు ధాన్యం తడుస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల ధాన్యాన్ని తూకాలు వేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. కుంటి సాకులు చెప్పకుండా కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేసి తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల్లోఇచ్చిన హామీ మేరకు దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు ప్రధానమంత్రి చొరవ చూపడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు పింగళి విజయ్ రెడ్డి, సురేష్ వివాకర్ రెడ్డి ,సాయి ,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి వార్త

# సరస్వతీ పుత్రికకు ఘనంగా సత్కారం

బీబీనగర్, మే 3 (ప్రభాతవార్త):



పదవ తరగతి ఫలితాల్లో మండల ప్రభుత్వ పాఠశాలల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన కొండమడుగు గ్రామానికి చెందిన వట్నాల దివ్య ప్రియ ను గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయం న్యాయవాది వాకిటి ఇంద్రసేనారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని దివ్య ప్రియ నిరూపించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇంట్లో ఎన్ని కష్టాలు ఉన్న ఎదుర్కొని అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో విజయ టాపర్ గా నిలవ నిలవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు కాడిగల్ల బాబురావు, ఊటీ కొండ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వృద్ధుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి

భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త:



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత శనివారం రాయిగిరిలోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమములో ఆశ్రయం పొందుతున్నవారితో ముఖాముఖి మాట్లాడి వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకొని వృద్ధుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని నిర్వాహకులకు తగిన సూచనలు చేసారు, ఈ సందర్భంగా జిల్లా మానసిక ఆరోగ్య వైద్యులు డా. ప్రీతి స్వరూప్ ఆశ్రయం పొందుతున్న వృద్ధులను పరిశీలించి, సత్వర వైద్య చికిత్స అవసరమని, దీనికై నిర్వాహకులు ప్రభుత్వ వైద్యశాల ద్వారా చికిత్స పొందేటట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్ మాట్లాడుతూ న్యాయ సహాయం కావాల్సిన వారికి అత్యవసర సలహాలకు 15100 ద్వారా ఉచిత సలహా, న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## మే 5న భువనగిరిలో పిపిటి ప్రతిభ ప్రవేశ పరీక్ష

భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త
:పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ (శిశిగి)హైదరాబాదులోని ప్రగతి నగర్ లో అత్యున్నత ప్రమాణాలతో అనాథ ,పాక్షి క అనాథ, నిరుపేద కుటుంబాల పిల్లలకు ఉచిత విద్యను రెసిడెన్షియల్ విధానంలో 5వ తరగతి నుండి డిగ్రీ వరకు గత కొన్ని దశాబ్దాలుగా పాఠశాల నడపబడుచున్నది. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలకు విద్యార్థులను ప్రతిభా ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు ఒక ప్రకటనలో తెలియజేశారు. 5,6,7 తరగతుల ప్రవేశ ము కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ ప్రతిభా పరీక్షను ఈ నెల 5 న జిల్లా కేంద్రంలోని బంజారాహిల్స్ తీరందాస్ గోపి విజ్ఞాన కేంద్రం లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం



చండూరు,3మే,ప్రభాతవార్త:

రెండు సంవత్సరాల వరకు ప్రతి నెల 30మంది నిరుపేదలకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల విలువచేసే నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థలు,గాంధీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.కోడి శ్రీనివాసులు దంపతులు గత సంవత్సరం జనవరి నెల 1వ తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక గాంధీజీ విద్యాసంస్థలయందు తన కుటుంబ సభ్యులతో కలిసి 17వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ వారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అరుణలు మాట్లాడుతూ తమ జీవితం ఉన్నంతవరకు ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీతోపాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని,ఏ ఆసరాలేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.ఫౌండేషన్ పేదలపక్షపాతిఅని, తాము జీవితాంతం నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామన్నారు.తమ గాంధీజీ విద్యాసంస్థలద్వారా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు చాలా తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు,కోడి ప్రీతి,కోడి శృతి,జెల్ల వివేక్,జెల్ల ధీరజ్,బోడ యాదయ్యాయ,బుషిపాక యాదగిరి,బోడ విజయ్‌గోపి, పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ఆత్మీయ భరోసా ఇవ్వాలి



చండూరు రూరల్,3మే,ప్రభాతవార్త:

ఉపాధిహామీ పథకంలో పని చేసేవారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆత్మీయ భరోసా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నరసింహ అన్నారు. శనివారం పుల్లెంల గ్రామంలో కూలీల తో మాట్లాడారు.ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తుందని విమర్శించారు.పనుల దగ్గర కనీస అవసరాలైన మంచినీరు.మెడికల్ కిట్,పార,గడ్డపార ఇవ్వాలన్నారు.రేషన్ కార్డులు,జాబ్ కార్డులు,ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.200 రోజుల పని దినాలు కల్పించి,వేతనం 700 రూపాయలు ఇవ్వాలని,ఇండ్ల స్థలాలు,ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మిక సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు ఎండి జానిమియా,చెడుబుద్ది ఉషయ్యలు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో అప్లై చేసుకున్నవారందరికీ రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస అధ్యక్ష కార్యదర్శులు బాతరాజు సైదులు,ఇరిగి సంజీవ,ఉపాధిహామీ కూలీ లు గండు సత్తయ్య,దుబ్బాక వెంకన్న,పాక లింగయ్య,మోగుదాల భిక్షపతి,కనకమ్మ, అంజమ్మ,పద్మ,లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## మురళిమనోహర్‌రెడ్డికి సన్మానం

చండూరు,3మే,ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయ్‌తో గతంలో పని చేసిన సందర్భంగా వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవాలను సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బొబ్బల మురళిమనోహర్‌రెడ్డిని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి పిన్నింటి నరేందర్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నేస్తం చిరు సత్కారం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3

మండలంలోని ఏ.పి.లింగోటం గ్రామానికి చెందిన డెంకనీ నరసింహ వరలక్ష్మిల కూతుర్లు, లావణ్య ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో 975, మేఘన పదవ తరగతిలో 539 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యకు పెద్దపీట వేసే నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు టి.జి.లింగంగౌడ్ వారి ప్రతిభను మెచ్చుకుంటు ముమ్ముందు భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను సాధించాలని సూచిస్తూ శాలువాలతో చిరుసన్మానం చేశారు.ఎల్లవేళలా తల్లిదండ్రులకు మంచి పల్లల్లా,ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థుల్లా జీవితంలో ముందుకు సాగాలని కోరారు. ఆయన వెంట కొత్త మహేశ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## టీజీ ఐసెట్ 2025 దరఖాస్తు తేదీ మే 10 వరకు పొడిగింపు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3

ఎంబీఏ ఎంసీఏ అడ్మిషన్ల కొరకు నిర్వహించే టి జి ఐసెట్ 2025 దరఖాస్తు గడువును ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్లైన్ ద్వారా మే 10 వరకు పొడిగిస్తూ కన్వీనర్ ఆచార్య అల్వాల రవి ఒక ప్రకటన విడుదల చేశారు.ఇప్పటివరకు 51857 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## అర్చకులను సన్మానించిన ఎమ్మెల్యే వేముల దంపతులు

### వేదాశీస్సులు అందించిన 300 మంది అర్చకులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారి నూతన గృహాప్రవేశం సందర్భంగా శనివారం నాడు అర్చకులకు నూతన పట్టు వస్త్రాములతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండలంలో ఉన్న దూపదీప నైవేద్యం అర్చకులందరు ఎమ్మెల్యే దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు.మండల కన్వీనర్ గుండెపూడి జానకిరామ శర్మ ,మాండ్ర ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ,వట్టిమర్తి వేణుగోపాల స్వామి అర్చకులు అక్కినపల్లి భీష్మాచార్యులు ,జువ్విగూడెం శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం అర్చకులు అందోజు నరసింహచార్యులు, నాగార్జున ,సత్యనారయణ శర్మ లతో పాటు దాదాపు 300 వందల మంది అర్చకుల పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3

నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన కట్టంగూర్ వాసు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.శనివారం స్థానిక నాయకులతో కలిసి వివాహ మహోత్సవానికి హాజరయి వారిని ఆశీర్వదించి కార్యకర్తలతో ముచ్చటించారు.ఆయన వెంట అమ్మనబోలు మాజి సర్పంచ్ రాంరెడ్డి, స్వామి గౌడ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్ అమ్మ... మే రే కాపాడాలి"

మునుగోడు మే 03 ప్రభాత వార్త



మునుగోడు మండలం చీకటి మామిడి గ్రామానికి చెందిన మద్ది సాయిలు అనే వృద్ధుడు తన భూమిని తిరిగి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయాలంటూ నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని శరణు దర్శించాడు. వృద్ధుడి పరిస్థితిని వివరంగా విన్న కలెక్టర్ త్రిపాఠి, వెంటనే విచారణకు ఆదేశాలు జారీ చేశారు.ఇంతకుముందు సాయిలు మీడియా ఎదుట తన కొడుకులు తాను అన్నం పెట్టడం లేదని, తగిన గౌరవం ఇవ్వకుండా ఉపేక్షి స్తున్నారని వాపోయాడు. ఈ విషయాన్ని పరిశీలించిన అధికారులు శనివారం ఉదయం కలెక్టరేట్‌లో హాజరు కావాలని అతనికి ఆదేశించారు.తాజాగా కలెక్టరేట్‌కు హాజరైన సాయిలు, కలెక్టర్‌ను కలసి తన భూమిని తిరిగి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయమని వేడుకున్నారు. "భూమి లేకపోతే కౌలు ఇవ్వలేను, బతకలేను" అంటూ కన్నీళ్లతో గుండెను కలిచేలా విజ్ఞప్తి చేశాడు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మర్రిగూడ,3మే,ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టీ ముద్దుబిడ్డ బిసిలయినటువంటి భారత ప్రధాని నరేంద్రమోడీ భారతదేశంలోని జనగణనతోపాటు కుల గణన కూడా నిర్వహించాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బిజెపి మండలశాఖ ధన్యవాదాలు తెలుపుతూ శనివారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబిసి మోర్చా కోశాధికారి ఆకారపు రమేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.మర్రిగూడ మండల పార్టీ అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దేశాన్ని 78ఏళ్లు పరిపాలించి కుల గణన పేరుతో ప్రజలను మోసం చేస్తూ ఏ కులానికి సరైన న్యాయం చేయకుండా అధికార దాహంతో ఈ రాష్ట్రాన్ని ఓసిల చేతిలో పెట్టి బిసిలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు.రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పరిపాలించిన తెలంగాణ బారాస ప్రభుత్వం కేసిఆర్ సమగ్ర సర్వే పేరుతో రాష్ట్ర ప్రజలను నిలువునా దోచుకున్నారన్నారు.ఏ కులానికి అధికారాలు ఇవ్వలేదని,కానీ బిసిల పట్ల ప్రేమ కలిగిన బిసి ముద్దు బిడ్డ నరేంద్రమోడీ ఈ దేశంలోని బిసిలను రాష్ట్రాన్ని బిసిలకు ధారాదత్తం చేయాలనే ఉద్దేశంతో కులగణన చేపట్టడం గొప్ప త్యాగమని అందుకు తామంతా నరేంద్రమోడిని ఆరాధ్య దైవంగా పూజిస్తామన్నారు. బిసిలపట్ల ఆరాధ్యదైవమని భావిస్తున్నా మన్నారు. దేశంలోని బిసి కులస్తులంతా నరేంద్రమోడీకి సపోర్టుగా నిలిచి రానున్న ఎలక్షన్‌లో అండగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పందుల రాములు,శ్రీనివాసరావు,గ్యార యాదగిరి,జిల్లాకులు సైదులు,సిలవేరు వెంకటేష్,ప్రదీప్‌రెడ్డి,నరసింహచారి,పంగ యాదయ్య, రావుల రమేష్,వడ్డేమాన్ సైదులు, సాలార్జంగ్,యశ్వంత్,మహ్మద్ సయ్యద్,లచ్చిరాం,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## రాములు కుటుంబాన్ని పరామర్శించిన ప్రసన్న రాజ్



*కట్టంగూర్, మే 3, ప్రభాతవార్త*

మ్తండలంలోని రామచంద్రపురంనకు మహేశ్వరం రాములు మరణించడంతో శనివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ పరామర్శించారు. ఈసందర్భంగా ప్రసన్న రాజ్ రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కట్టంగూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, నాయకులు రేకల రాజు, చిట్టీమల్ల నర్సింహా, కందుల సోములు మీదున్, వెంకటాద్రి, చెవుగోని శంకర్, శ్రీకాకోళ్ల మిథున్, చింతమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల వారి ఇంట్లో సందడి చేసిన దైద

*ప్రభాతవార్త నకిరేకల్ మే 3*



ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం తెల్లవారుజామున గృహప్రవేశం చేశారు, వేద పండితుల ఆశీర్వచనాల మధ్య కుటుంబ సమేతంగా నూతన గృహప్రవేశం చేశారు, ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ స్వప్న దంపతులు, శాసనసభ్యులు వేముల వీరేశం వారి సతీమణి పుష్ప కి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు, వారితో పాటు వంటపాక యాదగిరి, చెనగోని రాజశేఖర్ గౌడ్, నల్లగొండ మహేష్, సతీష్, నక్షత్, తదితరులు వీరేశం దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా సైదా

*డిండి, మే 3, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ డిండి మండల నూతన అధ్యక్షునిగా సింకారు సైదా. జిల్లా కౌన్సిల్ సభ్యునిగా వావిళ్ళ అంజి యాదవ్ ను నియమితులయ్యారు. సుమారు 20 సంవత్సరాలుగా పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించి తమకు పార్టీ గుర్తించి ఈ పదవులు ఇవ్వడం తమపై ఇంకా బాధ్యత పెరిగిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేర్చడంలో పూర్తిగా భాగస్వామ్యం అవుతూ అందరిన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్ రెడ్డికి, జిల్లా సంస్థాగత ఇన్చార్జి కట్టా సుధాకర్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ వర్షిత్ రెడ్డికి నియోజకవర్గ కన్వీనర్ ఏ.టీ.కృష్ణకి నక్క వెంకటేష్ యాదవ్ కి, జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డికి చిన్నమోను రాములు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చిరుమర్తి

*చిట్యాల రూరల్, మే 03, ప్రభాతవార్త*



:చిట్యాల మండలంలోని మొగిలిదోరికి చెందిన లారీ డ్రైవర్ బొమ్మగోని రవీందర్ గౌడ్ (42) ఈనెల 1వ తేదీన గుండెపోటుతో మృతి చెందాడు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి రవీందర్ చిత్రపటం వద్ద అంజలి ఘటించారు. మృతుడి భార్య రజినీ, ఇద్దరు కుమారులు కార్తీక్, శ్రీనాథ్ లను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు కల్లూరి మల్లారెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, జనగాం నర్సింహా గౌడ్, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, వలిగొండ రామచంద్రం తదితరులు ఉన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సత్కారం



*..' చిట్యాల రూరల్, మే 03, ప్రభాతవార్త :*

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. కంకల శిరీష 540, అన్నెబోయిన సంజన 527, బందారపు అక్షి త 517, అబ్దుల్ ఖాజాఖదీర్ 513, బల్లూరి మోక్షి త 506 మార్కులు సాధించారు. ఈసందర్భంగా ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరెడ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన శనివారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. సుంకెనపల్లి గ్రామానికి చెందిన, ఆపాఠశాల పూర్వ విద్యార్థి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగరాజు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి, విద్యార్థుల చిత్రాలతో కూడిన మెమోంటోలను బహుకరించి అభినందిం చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యార్థులు తమ లక్ష్య సాధనకోసం కృషిచే యాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. శ్రీనివాసులు, పి. వెంకట్ రావు, అఫ్జల్ షరీఫ్, జి. రాంరెడ్డి, వై. నర్సింహ్మా, కె. ప్రణయ, బి. రేణుక, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, మే 03, ప్రభాతవార్త :*

ఈనెల 1న గుండెపోటుతో మృతి చెందిన ఓలారీ డ్రైవర్ కుటుంబానికి తోటి డ్రైవర్లు, ఓనర్లు మేమున్నామంటూ... నగదు అందజేసి భరోసానిచ్చారు. చిట్యాల మండలంలోని మొగిలిదోరి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బొమ్మగోని రవీందర్ గౌడ్ ఈనెల 1న గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో ఆగ్రామంలోని శ్రీమన్నారాయణ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ తరుపున సమకూర్చిన రూ. 1.10 లక్షలు నగదును మృతుడి భార్య రజిని, కుమారులకు ఆర్థిక సాయంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు శోకంలో ఉన్న ఆకుటుంబాన్ని ఓదార్చారు. అధైర్యపడొద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో శ్రీమన్నారాయణ లారీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత..

*ప్రభాతవార్త కేతేపల్లి మే 3*

కొత్తపేట గ్రామానికి చెందిన మంద గాంధీ కొన్ని అనారోగ్య కారణాల వల్ల అకాల మరణం చెందారు వారి ఫోటోకి శ్రద్ధాంజలి ఘటించారు, ఇదే గ్రామానికి చెందిన కండికంటి అశోక్ గత 20రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఒక కాలు కోల్పోగా వారికి నేనున్నానని మనం ధైర్యం చెప్పి ఆర్థిక సాయం చేశారు, మంద గాంధీ కుటుంబానికి పెద్ద కొడుకుల నేనున్నానంటూ మనోధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పిచి వారికి అన్ని విధాల మన పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసానిస్తూ ఇరు కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు చీమల గడ్డకి చెందిన ఒంటెపాక నాగయ్య బాబు మరణించగా వారి మృతదేహానికి పూలమాలు చేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్, కృష్ణారెడ్డి, బచ్చు జానకి రాములు, ఎ రాచకొండ సైదులు, యూసుఫ్ అలీ గ్రామ శాఖ ఉపధ్యక్షుడు మునగ రవీందర్, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఊర యాదగిరి ఎల్ఐసి, పార్టీ సీనియర్ నాయకుడు నారాగోని శ్రీను, మిథునం ఎస్సీ సెల్




## విజేతలకు బహుమతులు అందజేత



*చిట్యాల రూరల్, మే 02, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోడీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లం యాదయ్య స్మారకార్థం తన కుమారులు మల్లం స్వామి, మల్లం మహేష్ సహకారంతో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. పోటీల్లో ప్రథమ విజేతగా నిలిచిన ఏకలవ్య జట్టుకు రూ. 3వేలు, ద్వితీయ విజేతగా నిలిచిన జట్టుకు రూ. 2వేలు నగదును ఆసంఘాల నాయకులతో కలిసి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరూరి శ్రీనివాస్, డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు కూనూరు గణేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అరూరి ప్రణీత్, డివైఎఫ్ఐ మాజీ నాయకులు దేశబోయిన నరసింహ నాయకులు దేశబోయిన లింగస్వామి, నాతి కిరణ్, గోలి సాయికిరణ్, ఆడెపు రమేష్, అరూరి పవన్, సుర్కంటి బుచ్చిరెడ్డి, సుర్కంటి మోహన్ రెడ్డి, మేడి మనోజ్, కూరాకుల బాలు, గడ్డం నర్సిరెడ్డి, అంతటి ఆదిప్రకాష్, యశ్వంత్, మామిడి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి ఎఫ్ఎసి తహసిల్దార్గా అబ్దుల్ సత్తార్

*ప్రభాతవార్త కేతేపల్లి మే 3*



కేతేపల్లి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి దేవరకొండకు బదిలీపై వెళ్ళినారు, వారి స్థానంలో యండి అబ్దుల్ సత్తార్ నాయర్ తహసిల్దార్ గా కేతేపల్లిఎఫ్ఎసి తహసీల్దారుగా బాధితులు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో మండల గిర్ధవర్ వెంకట్, మండల అడిషనల్ గిర్దావర్ రామచంద్రయ్య, శాలువాతో సన్మానించి సత్కరించారు, అనంతరం యండి అబ్దుల్ సత్తార్ నాయర్ మాట్లాడుతూ నాకు సహకరించిన రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## వేముల వారి నూతన గృహప్రవేశం

*ప్రభాతవార్త నకిరేకల్ మే 3*





ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం తెల్లవారుజామున నూతన గృహప్రవేశం చేశారు, వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఈ తెల్లవారుజామున కుటుంబ సమేతంగా నూతన గృహ ప్రవేశం చేశారు, అనంతరం హోమం, సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్, గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, పలువురు రాజకీయ నేతలు, నాయకులు తదితరులు హాజరై ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*చిట్యాల రూరల్, మే 03, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన పంతంగి ముత్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం మృతుడి కుమారుడు గణేష్ సభ్యుడైన ఫ్రెండ్స్ యూత్ తరఫున బాధిత కుటుంబానికి రూ. 30వేలు నగదును ఆర్థిక సాయంగా అందించి ఔదార్యం చాటుకున్నారు.

# నీట్ ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. మే 3*

శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం, అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు. ముందుగా జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలను, బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం ఎంజి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు . కాగా నీట్ అండర్ గ్రాడ్యుయేట్ 2025 ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 7 కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4 పరీక్ష కేంద్రాలు, ఎన్జీ కళాశాలలో ఒకటి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఒకటి, కేంద్రీయ విద్యాలయలో మరొక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 2087 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను ఆమె తనిఖి చేయడమే కాక పరీక్ష కేంద్రాల సూపరింటిండెంట్లు,నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులకు మరోసారి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 11



గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రం ప్రధాన గేట్లను మూసివేయడం జరుగుతుందని పునరుద్ధరించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు అన్నింటిని మరోసారి పరిశీలించుకోవాలని ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ,తదితర అన్నింటిని పునః పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ చంద్ర పవర్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి ,నీట్ నోడల్ ఆఫీసర్ ,కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ,తదితరులు ఉన్నారు




# వాహనాల యజమానులు సరైన పత్రాలు చూపించి తీసుకెళ్ళగలరు జిల్లా

## ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ . ప్రభాతవార్త .మే 03*



జిల్లాలోనీ వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో కింద పలు సందర్భాలలో కేసులు నమోదు అయిన 73 ద్వి చక్ర వాహనాలు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ . ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో వాహన డాక్యుమెంట్లు చూపించుకుని తమ యొక్క వాహనాలను తీసుకొని వెళ్లగలరని అన్నారు. లేని యెడల 6 నెలల కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం వేయబడును అని తెలిపారు. ఈ యొక్క వాహనాల యొక్క పూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్ బుక్,ట్విట్టర్ లో పొందుపర్చినట్లు తెలిపారు

# ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలి

*పెద్దవూర మే 3, ప్రభాతవార్త*

రబి సీజన్ ధాన్యం వచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలని, తరుగు తూకంలో మోసాలను అరికట్టాలని, మద్దతు ధర కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ లక్ష్మీ మ్నారాయణలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దవూర మండల కేంద్రంలోనీ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కానీ బస్తాల కొరత,లారీల సకాలంలో రాకపోవడంతో రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 20 రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో రైతులు అగచాట్లు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి హమాలీలకు మంచినీళ్ల నీడ చెట్లు తగిన సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో రబి సీజన్ లో వరి ధాన్యం బాగా పండిందని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు వస్తున్న రైతాంగానికి సరైన సౌకర్యాలు కల్పించాలని



కోరారు. కొనుగోలు కేంద్రాలలో తూకాల్లో మోసం తరుగు పేరుతో తీయడం లాంటి సంఘటనలు జరుగుతున్నందున అధికారులు మరింత జాగ్రత్తతో వ్యవహరించాలని కోరారు. లేకపోతే రైతుల ను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, దోరేపల్లి మల్లయ్య, తరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*దేవరకొండ, మే 03, ప్రభాతవార్త :*

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టె పథకాలనన్నింటిని సాధ్యమైనంత ఎక్కువగా లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు జాగ్రత్తగా అధ్యయనం చేసిన తర్వాత సాధ్యమైనంత మేర ఎక్కువ ఫలితాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం మంజూరు, అమలు పై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. శనివారం పట్టణంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పై నిర్వహించిన సమీక్ష సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 70 శాతం రాష్ట్ర ప్రభుత్వ 30 శాతం వాటా తో దర్తి ఆబా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని జరుగుతుందని తెలిపారు .ఈ పథకం కింద నియోజకవర్గం లోని 29 గిరిజన గ్రామాలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, ఈ గ్రామాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి న బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తాగునీటి పథకంలో భాగంగా స్థానిక తండాలలో సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలన్నింటినీ గుర్తించి వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తండా గ్రామపంచాయతీలలో పనులన్నింటిని చేపట్టాలని, అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలకై ప్రతిపాదనలు సమర్పించాలని, వాటికి ముందు ప్రాధాన్యత ఇవ్వాలని, వైద్య ఆరోగ్య సదుపాయాలను చెంచుతాండాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాలంటీర్ల నియామకంలో స్థానికులకే అవకాశం కల్పించాలని, పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణంలో భాగంగా ఒక తండా నుండి మరో తండాకి రోడ్డు సౌకర్యాలు కల్పించేలా చూడాలని, రెడ్కో ద్వారా గుర్తించిన 29 గ్రామాలలో సర్వే నిర్వహించి సోలార్ ద్వారా వ్యవసాయ బోర్లు, వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్య శాఖ ద్వారా గిరిజనులు చేపల ఉత్పత్తులు అమ్ముకునేందుకు మొబైల్ వ్యాన్లతో పాటు ,గిరిజన సొసైటీల సహకారంతో చేపలు పట్టే ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో ఉన్న డిమాండ్లను తెలుసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పనులకు సంబంధించి అంచనాలను కచ్చితంగా ఉండేలా చూడాలని తెలిపారు . ఇందిరమ్మ ఇండ్ల పై చర్చ సందర్భంగా అర్హులకు ఇండ్లు రావాలని,అనర్హులు జాబితాలో ఉండకూడదని, ఈ విషయంలో అధికారులు పూర్తి కచ్చితంగా వ్యవహరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో దర్తి ఆబ ఆవాస్ యోజన పథకానికిగాను 29 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, 50 శాతం గిరిజన జనాభా ఉన్న గ్రామాలను ఎంపిక చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఈ గ్రామాలలో సివిల్ పనులపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందని, పనులు శాశ్వతంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతిపాదనలు పంపేటప్పుడు అధికారులు పూర్తి జాగ్రత్తగా అన్నింటిని తెలుసుకొని ప్రతిపాదనలు సమర్పించాలని, ఈ నెల 13 లోగా ప్రతిపాదిత



పనులన్నింటికీ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ముఖ్యంగా తాగునీరు, అంగన్వాడి, పంచాయతీరాజ్, వైద్యం, విద్య , గ్రామీణాభివృద్ధి, మత్స్య రెడ్ కో ద్వారా పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి సంపులకు ప్రతిపాదించాలని, మత్స్యశాఖ ద్వారా కమ్యూనిటీ ఫిషింగ్ కు, అదే విధంగా మొబైల్ ఫిష్ యూనిట్లు ప్రతిపాదించాలన్నారు. రెడ్ కో తరఫున సోలార్ పవర్ తోవీధి దీపాల ఏర్పాటు, వ్యవసాయబావుల కు కనెక్షన్ కు 29 గ్రామాలలో సర్వే చేసి ఎక్కడ అవసరముందో రిపోర్టు సమర్పించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ భవనాల కు ప్రతిపాదనలు పంపించాలని ,ముందుగా అద్దె భవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతిపాదనలు సమర్పించేటప్పుడు పంచాయతీరాజ్ తదితర పనులన్నీ పూర్తి జాగ్రత్తగా ఉండాలని ,దీర్ఘ కాలం పనులు ఉపయోగపడేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వాలంటీర్ల నియామకంతో పాటు, సబ్ సెంటర్లలో కావాల్సి న సౌకర్యాల కల్పన కింద ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా జి సి డి సి తరహాలో గిరిజనులు తయారుచేసిన ఉత్పత్తుల అమ్మకాల అవుట్ లెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాక వసతిగృహాలు, టెలికం గ్రామపంచాయతీ భవనాలు లేని కొత్త జీపీలలో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదించాలని సూచించారు . సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్ దర్తి ఆబా యోజన పథకం గురించి వివరించారు. ఈ సమావేశానికి స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఇన్చార్జి పంచాయతీరాజ్ ఎస్ ఈ రామచంద్ర రెడ్డి ,ఎంపీడీవో డేనియల్, జిల్లా మత్స్యశాఖ అధికారి సూచరిత, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# పల్లె దవాఖానా ఎప్పుడూ మూతేనా-తెరుచుకోని పల్లె దవాఖానాలు

**.గ్రామీణులకు అందని వైద్యం**
**..లక్షల్లో జీతాలు, విధులకు వారానికి ఒకటి, రెండుసార్లు**
**...పల్లె దవాఖానాలపై అధికారుల పర్యవేక్షణ కరువు**

చింతపల్లి,3మే,(ప్రభాతవార్త): గ్రామీణులకు వైద్య సదుపాయం అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసింది. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంతో చాలా పల్లెల్లోని దవాఖానాలు అలంకారప్రాయంగా మారాయి. చింతపల్లి మండలం విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలెపల్లి రాంనగర్ పల్లె దవాఖానా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. శనివారం మద్యాహ్నం 12గంటల ప్రాంతంలో తాళం వేసి ఉన్న పల్లె దవాఖానాను " ప్రభాతవార్త" క్లిక్ మనిపించింది. పల్లె దవాఖానాల్లో సమయపాలన పాటించడంలేదనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చిన్నపాటి వైద్యానికి మండల కేంద్రాలకు వెళ్లకుండా వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. గ్రామాలు మండల కేంద్రాలకు పది నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. దీంతో దూరాభారం కావడంతో అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందక ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖానాలకు శ్రీకారం చుట్టింది. సరిపడా వైద్య స్పింది, సౌకర్యాలు, వసతులు కల్పించినప్పటికీ ప్రజలకు వైద్య సేవలు అందని ద్రాక్షగానే మారాయి. ఎండాకాలం వడదెబ్బ తగలకుండా ప్రజలకు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చే వైద్యులు అందుబాటులో లేకపోవడంతో మారుమూల గ్రామాల ప్రజలు అనారోగ్యం బారినపడి కష్టాలు పడుతున్నారు. మండలంలోని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3పల్లె దవాఖానాలు, 2సబ్ సెంటర్‌లు ఉన్నాయి. ఇప్పటికే అన్నిచోట్ల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన పోలేపల్లి రాంనగర్ పల్లె దవాఖానాలో అసలు వైద్యులు లేకపోవడంతో మూసిన తలుపులు తెరవడంలేదు. దీంతో పల్లె ప్రజలు చిన్నపాటి జ్వరం, అస్వస్థతలకు విటినగర్ ఆసుపత్రికి పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గత నెల శనివారం, బుధవారం, ఆదేవిదంగా ఈ నెల శనివారం వ్యాక్సిన్ వేయడానికి కూడా ఎఎన్ఎం రాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. హైద్రాబాద్ మహానగరం నుండి రాకపోకలు ఉండటంతో వారానికి ఒకటి రెండుసార్లు ఏఎన్ఎం వస్తూ పోతున్నారని స్థానికులు చెబుతున్నారు. అసలే ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో అంతంత మాత్రంగానే భరోసా కనిపిస్తోంది. ఇట్టి విషయంపై విటి నగర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణను వివరణ కోరగా, పల్లె దవాఖానాల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యవహిస్తే చర్యలు తీసుకుంటాం. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాలి. విధులకు సక్రమంగా హాజరుకాని వైద్య సిబ్బందివట్ల కఠినంగా వ్యవహరిస్తాం. వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం అనడం కొసమెరుపు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు విధులపట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపట్ల ఏ విదమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలిమరి....






## రెవెన్యూ సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ రాంబాబు**
**జిల్లాలో పైలట్ మండలంగా గరిడేపల్లి**
**భూ భారతి ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు సాధించాలి**
**సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి**
**గతంలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటాం**
**జిల్లాలో ఏడు నెలలకు సరిపడా సన్న బియ్యం**
**సీఎంఆర్ బియ్యం రికవరీ ప్రక్రియ కొనసాగుతుంది**

గరిడేపల్లి, మే 3 ప్రభాతవార్త : భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు భూ భారతి గ్రామ సభల ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తెలిపారు. గరిడేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో శని వారం సాయంత్రం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. గరిడేపల్లి మండలం పైలెట్ మండలంగా ఎంపికైందని, రెవెన్యూ శివారులో ఉన్న భూసమస్యలన్నింటి నీ పరిష్కరించేందుకు ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పైలెట్ మండలంగా ఎంపిక కావడంతో జిల్లా అధికార యంత్రాంగం తో పాటు రాష్ట్ర ఉన్నతాధికార యంత్రాంగం దృష్టి గరిడే పల్లిపై ఉంటుందన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మే 5 నుండి 12 వరకు మండలంలో తొమ్మిది గ్రామ పంచాయతీల్లో భూ భారతి గ్రామసభలు నిర్వహించనున్నట్లు , ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక బృందాలను కేటాయించామన్నారు. భూమికి సంబంధించిన సమస్యలు, అభిప్రాయాలు, అవసరాలను నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసినవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. సివిల్ వివాదాలు లేదా కోర్టులో ఉన్న భూమి కేసులకు సంబంధించి దరఖాస్తులను ఈ సమావేశాల్లో స్వీకరించమన్నారు. మే 5 న రాయినిగూడెం జడ్పిహెచ్ఎస్, తాళ్ల మల్కాపురం యుపిఎస్, మే 6 న కల్యాలపల్లి ఎంపీపీఎస్, గడ్డిపల్లి జడ్పిహెచ్ఎస్ లలో, మే 7 న గరిడేపల్లి జడ్పిహెచ్ఎస్, కుతుబుషాపురం యుపిఎస్ లలో, మే 8 న గానుగబండ, వెలిదండ జడ్పిహెచ్ఎస్ లలో, మే 9 న సర్వారం యుపిఎస్, పొనుగోడు జడ్పిహెచ్ఎస్ లలో, మే 12 న కల్మలచెరువు జడ్పిహెచ్ఎస్ లలో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. సభలు రెవెన్యూ గ్రామాలకే పరిమితమై ఉంటాయని, నాన్‌రెవెన్యూ గ్రామాల ప్రజలు సమీప గ్రామసభలకే హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. టీం 1 కు తహసిల్దార్ బండ కవిత, టీం 2 కు డీఏవో ఎన్. రాజేందర్ రెడ్డి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఇక జిల్లా వ్యాప్తంగా 80 రైస్ మిల్లుల్లో 40 మిల్లులకు మాత్రమే సీఎంఆర్ ధాన్యం కేటాయించామని, అధిక బకాయిలు ఉన్న 4 మిల్లులపై కేసులు నమోదు చేయగా, రికవరీ ప్రక్రియ కొనసాగుతున్నదని చెప్పారు. జిల్లాలో మరో 7 నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లాలో రైతులు పండించిన పంటను 1,26,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇదే జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ శ్రీనివాసులు, డిఏఓ రాజేందర్ రెడ్డి, తాసిల్దార్ కవిత, డిటి స్రవంతి, ఆర్ఐ లు రాంబాబు, ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి సైదా నాయక్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గంగ దేవమ్మ జాతరకు ముస్తాబైన కట్టంగూర్

**నూతన శోభను సంతరించుకున్న ఆలయం**
**పెద్దఎత్తున తరలిరానున్న భక్తులు**
**వారం రోజుల పాటు ఉత్సవాలు**

కట్టంగూర్, మే 3, ప్రభాతవార్త కట్టంగూర్ మండలకేంద్రంలో గత ఏడాది నూతనంగా నిర్మించిన గంగ దేవమ్మ ఆలయం ఉత్సవాలకు ముస్తాబైంది. యాదవుల ఆరాధ్యదైవంగా భావించే గంగదేవమ్మ అమ్మవారి ఆలయాన్ని నూతనంగా గత ఏడాది నిర్మించారు. వారం రోజులపాటు జరిగే గంగదేవమ్మ జాతరకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది రంగులను వేయడంతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ జాతరకు మండలం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు పెద్దఎత్తున తరలి రానున్నారు. భక్తకోటి కోర్కెలు తీర్చే కల్పవల్లి, కట్టంగూర్ గంగదేవమ్మ తల్లి జాతర ఈనెల నాలుగవ తేదీ నుంచి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగనుంది. ఉత్సవాలను గత ఏడాది తొలిసారిగా నిర్వహించగా, ఈ ఏడాది రెండోసారి నిర్వహించనున్నారు. ఈ ఏడాది గంగమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండటంతో పెద్దఎత్తున భక్తులు తరలిరానున్నారు. అదేవిధంగా ఈ నెల 4న గంగతెప్ప, 5వ తేదీన అమ్మవారికి బోనాలను సమర్పించే కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. తిరిగి ఈనెల 6న పొడుపు గొర్రె, మాణిక్యమ్మ వేషం, ఆకుమంచమ్మ భోనం సమర్పించ నున్నారు. ఈనెల 7వ తేదీన నెలవారంతో జాతర ముగియనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఫోటో 02 కెటిఆర్......ఉత్సవాలకు



అన్ని ఏర్పాట్లు పూర్తి : ముక్కాముల శేఖర్ యాదవ్ పెద్దఎత్తున జరిగే ఈ గంగదేవమ్మ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కామల శేఖర్ యాదవ్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ చట్టరక్షణకు
# 20న జరుగు దేశవ్యాప్త హర్తాల్‌లో కూలీలు పాల్గొనాలి

ప్రభాతవార్తా కేతేపల్లి మే 3 ఈనెల 20 న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ హర్తాలు, బందులో, ఉపాధి హామీ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్యపిలుపునిచ్చారు, శనివారం రోజున కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని రైతాంగ పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని తీసుకురావాలని లేబర్ కోడ్లను రద్దు చేయాలి కనీస వేతనాలను అమలు చేయాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలి గ్రామీణ ఉపాధి హామీ పని దినాల కుదింపును వెనక్కి తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఢిల్లీలో రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50!! కలిపి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్న హామీ ఒట్టి మాట గానే మిగిలిందని చెప్పారు రైతాంగ పోరాటం ఫలితంగా రద్దు చేసిన నల్ల చట్టాలను దొడ్డిదారిన అమలు చేయడానికి సిద్ధపడుతుందని అందులో భాగంగానే విద్యుత్ సంస్కరణల చట్టాన్ని, మార్కెట్ ముసాయిదా సవరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధపడుతుందని చెప్పారు,

రైతు పొలాల్లో మోటార్లకు మీటర్ల బిగించి చార్జీలు వసూలు చేయడానికి రంగం సిద్ధం చేసిందని చెప్పారు మార్కెట్ వ్యవస్థను ప్రవేట్ కార్పోరేట్ దళారీ సంస్థలకు అప్పగించడానికి సిద్ధపడుతుందని అన్నారు, దేశవ్యాప్తంగా సాగులో ఉన్న ఆదివాసి ఇతర పేదలకు పోడు హక్కుపత్రాలను ఇవ్వక పోగ అటవీ భూములను అదాని అంబానీ వంటి కార్పోరేట్ సంస్థలకు అప్పగించడానికి సిద్ధపడుతుందని అన్నారు, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టాన్ని సవరణ చేసి వేతనాలను పెంచాలని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా దేశవ్యాప్తంగా 14 రకాలు సరుకులను ఇవ్వాలని గ్రామీణ ఉపాధి పనిని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని పని దినాలను 200 రోజులకు కనీస వేతనాన్ని 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేస్తుంటే తెలంగాణ ప్రాంతంలో ఎనిమిది కోట్ల పని దినాలను 6.5 కోట్ల పని దినాలకు తగ్గించడం ఆందోళన



కలిగిస్తుందని తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, దేశవ్యాప్తంగా ఇండ్లు లేని పేదలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పట్టణ పేదలతో పాటు గ్రామీణ పేదలకు ఇండ్లు నిర్మాణానికి 15 లక్షల రూపాయలు తోపాటు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని గ్రామీణ రోడ్లు, త్రాగునీరు కరెంటు సరఫరా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని ఉపాధిహామీ రక్షణ కోసం ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మె బందులో భాగంగా ఆందోళనలో పాల్గొనాలని కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుజ్జ చిన్న వెంకులు. జిల్లా హాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, గ్రామ అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య, కార్యదర్శి తుమాల మణెమ్మ, గ్రామ కూలి సంఘం నాయకులు బొజ్జ బాలయ్య, బొప్పని పద్మ. రావుల సుకన్య, బొజ్జ వెంకటమ్మ, మీసాల లక్ష్మమ్మ, పుట్ట ఎల్లమ్మ, యశోద, తదితరులు పాల్గొన్నారు


# మినీ రవీంద్రభారతిగా అనుమతులు.కేసిఆర్ కళాభారతిగా నామకరణం

## పేరు మార్పుకు అనుమతులు ఎవరిచ్చారు?


## -పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణ ప్రజల కళా సాంస్కృతిక అకాంక్షల మేరకు 2006లో కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టణంలోనిఎన్ఎస్‌పి క్యాంపులో



నిర్మించిన మినీ రవీంద్రభారతిని నాటి బారాస ప్రభుత్వం కేసిఅర్ కళాభారతిగా నామకరణంచేయడానికి అనుమతులు ఎవరి ఇచ్చారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారంస్థానిక మినీ రవీంద్రభారతి వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిసిసి ప్రధానకార్యదర్శిచిలుకూరి బాలకృష్ణ, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి బెజ్జం సాయిలతో కలిసి వేణుగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నాటి ఎంపి గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ.1.30కోట్ల నిధులతో మినీ భారతి పనులు ప్రారంభమయ్యాయని, ర.9కోట్లు టిఎఫ్‌యుఐడిసి నిధులతో నిర్మాణం చేశారన్నారు. మొదట కాంట్రాక్టు దక్కించుకున్నసంస్థకు బిల్లులు రాకుండా చేసి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు తమ బినామిలతో కాంట్రాక్ట్ అప్పగించారన్నారు. నాటి బారాసప్రభుత్వ హాయంలో మున్సిపల్ అధికారుల సహకారంతో అంచనాలు పెంచి, నాణ్యతలేని నాసిరకం పనులు



చేసి అక్రమంగానిధులు కాజేశారన్నారు. అందుకు ఉదాహరణే ఏసిలు పని చేయకపోవడమేనన్నారు. మినీ రవీంద్రభారతిగా అనుమతులు పొందికేసిఆర్ కళాభారతిగా నామకరణం చేయడానికి ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకపోవడంతో సంబంధిత అధికారులునామపలాకాన్ని తొలగించారన్నారు. దీనికి రాజకీయ రంగు పులిమి బారాస శ్రేణులు నానా యాగి చేస్తున్నాయన్నారు.మిర్యాలగూడ పట్టణ, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కొరకు ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌లు ప్రత్యేక కార్యాచరణతో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అసత్య అరోపణలు చేస్తున్నారన్నారు. మినీ రవీంద్రభారతిలో బారాస ప్రభుత్వ హాయంలో చేపట్టిన పనులపై పూర్తిస్థాయివిచారణ చేపట్టి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి,తాజీ మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్,బండి యాదగిరిరెడ్డి, రుణాల్‌రెడ్డి, రవినాయక్, నాగలక్ష్మి, పందిరి అనిత, గిరిధర్, చల్లా వెంకన్నయాదవ్,క్రికెట్ జానీ,మొల్లా అమృతారెడ్డి, పార్టీ ఇంచార్జిలు సలీం, అరీఫ్, పగడాల నాగిరెడ్డి, బంటు లక్ష్మినారాయణ, సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, అంగోతు చక్రీనాయక్, ఎంఎ సలీమ్, బంటు శ్రీను, మేకల శ్రీనివాస్,బాసాని గిరి, ఔట శ్రీను, నియోజకవర్గ ఇంచార్జి అజారుద్దీన్,పట్టణ అధ్యక్షుడు ఫర్వేజ్‌ఖాన్, నాగునాయక్, సోషల్‌మీడియా కన్వీనర్ శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఐఎన్టీయూసి అవిర్భావ దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(ఐఎన్‌టియుసి)78వ అవిర్భావ దినోత్సవ వేడుకలు సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులుచిరుమర్రి కృష్ణయ్యతో కలిసి కేక్‌కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, నిరంతరంకార్మికులకు అండగా ఉంటూ వారి పక్షాన పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంముఖ్య ఉపాధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పైడిమర్రినర్సింహ్మారావు, టి.రాములు, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్, ఎస్సీసెల్ మండల పార్టీ అధ్యక్షులు కుక్కల సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో విస్తరించనున్న రెడ్ క్రాస్ సేవలు

*భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త:*

రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ మ్మనరసింహారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రెడ్ క్రాస్ నూతన సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 196 దేశాలలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సేవలను వివరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ మ్మనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్ది వెంకటరెడ్డి, దిడ్డి బాలాజీ, వెల్లంకి పురుషోత్తం రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు

## తూర్పు గూడెంలో కంఠమహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు

*తుంగతుర్తి . మే 3.ప్రభాతవార్త :*

పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో జరుగుతున్న కంఠమ హేశ్వరుని ఉత్సవాల సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కంఠమ మహేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ ఉత్సవాలతో ఐక్యమత్యం పెరుగుతుందని అన్నారు. గౌడ కులస్తులు ఉత్సవాలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ,నల్లు రామచంద్రా రెడ్డి ,మల్లేష్ ,మహేందర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు మిర్యాలగూడలో మంగ్లీ మ్యూజికల్ నైట్

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త:*

సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు గ్రౌండ్ లో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నారు. సౌండ్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతిక కార్యక్రమం పేరుతో బీ ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేర్చనున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి తెలిపారు. ప్రోగ్రాం ఏర్పాట్లను శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 6 గంటల నించి ప్రారంభమయ్యే మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజల శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, వార్డు 25 వ వార్డు ఇంచార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, బెజ్జం సాయి. సూది రెడ్డి శేఖర్ రెడ్డి. సా రెడ్డి శంకర్ రెడ్డి.మేకల శ్రీనివాస్. ధనావత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి, మే 3 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా నియమితులైన కె.రావ ృక్రిష్ణారావు ను సెక్రటేరియట్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యా ధపూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియ ోజక వర్గం లోని ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే సీఎస్ దృష్టి కి తీసుకుపోయారు.



## ఘనంగా ఐఎన్టీయూసి అవిర్భావ దినోత్సవవేడుకలు

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(ఐఎన్‌టియుసి)78వ అవిర్భావ దినోత్సవ వేడుకలు సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులుచిరుమర్రి కృష్ణయ్యతో కలిసి కేక్‌కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, నిరంతరంకార్మికులకు అండగా ఉంటూ వారి పక్షాన పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంముఖ్య ఉపాధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పైడిమర్రినర్సింహ్మారావు, టి.రాములు, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్, ఎస్సీసెల్ మండల పార్టీ అధ్యక్షులు కుక్కల సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో విస్తరించనున్న రెడ్ క్రాస్‌సేవలు

*భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త:*

రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ మ్మనరసింహారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రెడ్ క్రాస్ నూతన సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 196 దేశాలలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సేవలను వివరించారు. లక్ష్మీ మ్మనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులకు తెలిపారు. వెంకటరెడ్డి, దిడ్డి బాలాజీ, వెల్లంకి పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు

## నేడు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

నేడు హుజూర్ నగర్ ,కోదాడలో నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి నలమా ద ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు.ఈ సందర్భంగా ఉదయం 08.30 గంటలకు హుజూర్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలో నియోజవర్గ పరిధిలోని 241 మందికి కళ్యాణ లక్ష్మి మ్మ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ నియోజకవర్గం లోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలపై సమీక్ష చేస్తారు.ప్రధానంగా ఈ సమీక్షలో రెడ్లకుంట ఎత్తిపోతల పథకం, శాంతి నగర్ ఎత్తిపోతల పథకం, పాలేరు నుండి మోతే మండలానికి ప్రతిపాదించబడుతున్న ఎత్తిపోతల పథకం, ఎన్ఎస్పి కాలువపై ఉన్న ఇతర ఎత్తిపోతల పథకాలపై చర్చిస్తారు. మంత్రి ఉత్తం

## అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు ఆరోగ్య పరీక్షలు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 3 ప్రభాతవార్త*



హుజూర్ నగర్ పట్టణంలోని 15వ వార్డులో శనివారం విలేజ్ హెల్త్ శానిటైజర్ నేషనల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మే 4 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో 0- 6 సంవత్సరాల పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు వారి యొక్క బరువులను ఎత్తు తీసి వారియొక్క ఆరోగ్యవంతమైన పెరుగుదల ఈ సందర్భంగా పర్యవేక్షణ చేయ నున్నా రని అంగన్‌వాడీ టీచర్ ఇట్టిమళ్ల రేణుక తెలిపారు. పిల్లల బరువు చూసిన తర్వాత ఉండాల్సిన బరువు కన్నా తక్కువ ఉన్నచో అలాంటి పిల్లలకు బాలామృ తం ప్లస్ పోషకాహారాలు అందించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం విషయంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సంప్రదించి వారి ఆరోగ్య ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో వార్డు ఆఫీసర్ రవికుమార్,ఆశా వర్కర్ హేమలత,ఆర్‌పి శ్రీదేవి,దగ్గుపాటి జీవమ్మ,తల్లిదండ్రులు,బాలింత లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో ఉప కులాలకు సరైన న్యాయం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 3 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ జరిగితే దేశంలో అన్ని ఎస్సీ ఉపకులాలకు సరైన సామాజిక, ఆర్థిక న్యా యం అందుతుందని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఒక ప్రైవేట్ కార్యక్రమా నికి హాజరైన ఆయనను స్థానిక మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు శాలువాతో సత్కరించి న సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి దేశానికే వర్గీకరణ అవసరం తెలియజేసిందని అన్నారు. రాష్ట్రంలో వర్గీకరణ వల్ల ఆయా సామాజిక ఉపకులాల జనాభా నిష్పత్తి ప్రకారం విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు లభించి లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మా దిగ జెఏసి జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు,పంచాయితీరాజ్ గ్రామ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు,నాయకులు కస్తాల దిల్,నందిగామ సైదులు,కస్తాల సైదులు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుమారుడి పెళ్లిరోజు అన్నదానం



*నార్కట్‌పల్లిప్రభాతవార్త మే 3*

పేదలకు నిత్యం ఒక్కపూట అన్నదానం చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 247వ రోజున నార్కెట్‌పల్లి మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు అయిలమ్మ కుమారుడు పుల్లెంల శివ కుమార్ రోజాల పెళ్ళిరోజు సందర్భంగా పట్టణ కేంద్రంలో నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులు 100 మందికి అన్నదానం చేయడం జరిగింది.నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమంకు దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్లు ప్రజ్ఞాపురం రామకృష్ణ,యానాల రామ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భారత్ గౌడ్, కొప్పు శ్రవణ్,వేముల నర్సింహ, మట్టిపల్లి శ్రీనివాస్, పుల్లెంల లింగయ్య,కృష్ణ, బొబ్బలి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



*నేరేడుచర్ల మే 3 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జనగణన తో పాటు కులగణన చేపట్టాలని తీసుకున్న కీలక నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల లోని ప్రధాన కూడలి వద్ద శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, నర్రి నాయక్ , మెట్టు శ్రీనివాసరెడ్డి ,తాళ్లూరి రమేష్ నాయుడు ,మెట్టు మధు, తాళ్ల నరేందర్ రెడ్డి, కాలం నాగయ్య, జూలూరి అశోక్, కడారి ఎల్లయ్య ,దేవి రెడ్డి నాగిరెడ్డి ,ఎడవెల్లి సైదిరెడ్డి, వాసు గంధం శావయ్య ,నారద మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

*నేరేడుచర్లమే3 ప్రభాతవార్త*




నేరేడుచర్లలో ఐ ఎన్ టియుసి ఆధ్వర్యంలో శనివారం మేడే ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు, ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో స్థానిక అన్ని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్ రెడ్డి,ఐ ఎన్ టి యు సిమండల అధ్యక్షుడు నన్నెపంగా శ్రీను జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి డైరెక్టర్ మచ్చ శీను మైనార్టీ సీనియర్ నాయకుడు ఖాదర్ భాయ్, మాజీ కౌన్సిలర్ రణపంగనాగయ్య, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు షేక్ ఇస్తియాక్, మాజీ ఎంపీటీసీ శ్రీరాములు, కొణతం నర్సిరెడ్డి, రంగారెడ్డి, కత్తి శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల శ్రీను, సుఖేందర్ ,వీరబాబు, చింతలచెరువు సైదులు, ఉదయ్, గంట సైదులు, ఇంజమూరి చిన్న మల్లయ్య,ఆదిరెడ్డి, పున్నయ్య, శ్రావణ్, కార్మికుల సంఘ నాయకులు, పాల్గొన్నారు

## ఘనంగా ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవం



*హుజూర్ నగర్ టౌన్, మే 3, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐ ఎన్ టి యు సి 78 వ ఆర్భావ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. రాష్ట్ర ఐఎన్టి యుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు లు మాట్లాడుతూ 1947 మే 3 జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, నాటి రక్షణ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన కార్మిక సంఘం ఐఎన్టీయూసీ అన్నారు. నియోజక వ ర్గం లో రాష్ట్ర ఇరిగేషన్, సీవిల్ సప్లై శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ రంగ కార్మిక యూనియన్ గా ప్రైవేట్ పరిశ్రమల లో అసంఘటిత రంగాల లో లక్షలాదిమంది కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం నిరంతరం శ్రమిస్తున్న యూనియన్ ఐఎన్టీ యూసీగా అభి వర్ణించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ గురువయ్య, మేళ్లచెరువు ముక్కంటి పాశం రామరాజు యాదవ్, సలిగంటి జానయ్య, కోలపుడి యోహాన్, షేక్ జాన్ సైదా, గంజి శివ, కస్తాల దిల్, లలిత, సుబ్బారావు, పాల్గొన్నారు,

## నేడే విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్లమే 3 ప్రభాతవార్త*

ప్లమండలంలోని దిర్శించర్ల 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 4న ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ 1 ఫీడ్రర్ క్రింద రామపురం, మున్సిపాల్ రోడ్డు, గ్రంథాలయం వీధిలో లో వోల్టేజీ సమస్య పరిష్కరించడం కోసం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయంకలుగుతుందన్నారు.




## విరిగిపడిన శతాధికవృక్షం

*హుజూర్‌నగర్ రూరల్,మే3,ప్రభాతవార్త:*





మండలంలోని గోపాలపురంలోని రామాలయం ఎదురుగా ఉన్న భారీవేపచెట్టు శనివారం విరిగిపడింది.జనసంచారంతో నిత్యంరద్దీగా ఉండే కూడలి లో చెట్టు విరిగిపడే సమయంలో ఘటనాస్థలంలో ఎవరు లేక పోవటంతో పెను ప్రమాదంతప్పింది. నూటయాభై ఏళ్లుగా గ్రామప్రజలకు నీడనిస్తూ ఉందని వారుతెలిపారు.చెట్టు మొదట్లో ఉన్న అరుగుమీద నే గ్రామం లోని పలు అభివృద్ధిపనులు, గ్రామసమస్యలు పై చర్చలు జరిపి పరిష్కరించుకొనేవారమని గ్రామస్తులు చెప్పారు.కాగా చెట్టు కొమ్మలు పడి చీకూరి విశిత కు స్వల్పగాయాలు అయ్యాయి.చిన్నారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్థులతో పాటు గ్రామపంచాయితీ సిబ్బంది చెట్టు కొమ్మలను తొలగించారు.

## పోషకఆహారం తోటే సంపూర్ణఆరోగ్యం



*హుజూర్‌నగర్ రూరల్,మే3,ప్రభాతవార్త:*

అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్లో పోషకాహార లోపం తో ఉన్నవారిని గుర్తించడానికి పరీక్షలు నిర్వహించినట్లు వేపలసింగారం గ్రామకార్యదర్శి ప్రవీణ్ తెలిపారు.విలేజ్‌హెల్త్ శానిటేషన్ అండ్‌న్యూట్రిషన్ డే కార్యక్రమంలో బాగంగా గ్రామంలోని రెండవ అంగన్వాడీ సెంటర్ లో శనివారం గ్రోత్ మానిటరింగ్ పరీక్షలు నిర్వహించారు.పోషక ఆహారం తోటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కార్యదర్శి ప్రవీణ్ చెప్పారు.అంగన్వాడీ టీచర్ సత్యవతి సెంటర్ లోని ఆరు సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణీలు, బాలింతలు,మహిళల ఎత్తు ,బరువు కొలతలు తీసి పోషకాహారం పై అవగాహన కల్పించారు.గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సహకరించాలని కోరారు.బాలామృతం,గుడ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ముస్తఫా ,ఆశావర్కర్ జ్యోతి,మహిళలు పాల్గొన్నారు.

## ఆలయ భూముల కౌలు బహిరంగ వేలం

*హుజూర్‌నగర్ రూరల్,మే3,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ లోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం వారి ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూములను రైతులకు వేలం ద్వారా కౌలుకు ఇవ్వనున్నట్లు శనివారం ఆలయచైర్మన్ యరగాని గురవయ్య గౌడ్,ఈవో యంపి లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు.గ్రామంలోని నంబూరు బావివద్ద సర్వేనెంబరు 642,665 లలో ఉన్న సుమారు 2.8 ఎకరాల భూమిని ఈ నెల 9న ఉదయం10.30నిలకు దేవాదాయ ధర్మాదాయశాఖ ఆద్వర్యంలో ఆలయ ఆవరణలో దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి,స్థానిక ధర్మకర్తల మండలి సమక్షములో వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆసక్తి ఉన్న వారు అదే రోజు ఉదయం10.00గంటలవరకు రూ.10వేలు డిపాజిట్ చెల్లించి వేలములో పాల్గొనవచ్చుఅన్నారు.కౌలురెండు సంవత్సరములు కాలపరిమితి తో ఉంటుందని వేలంపాట దక్కించుకున్న వారు 3 రోజుల్లో మొదటి ఏడాది కౌలు మొత్తం చెల్లించాలని పేర్కొన్నారు.పూర్తి వివరములకు దేవాలయ పనివేళల్లో కార్యాలయంలో సంప్రదించాలని ఆలయ ఈవో యంపి లక్ష్మణరావు ప్రకటనలో కోరారు.

# ఇనప కండరాలు ఉక్కు నరాలున్న యువత ఈ దేశానికి అవసరం

## ఎస్వోటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహా రెడ్డి






మోటకొండూరు మే 3 ప్రభాతవార్త

ఇనుప కండరాలు ఉక్కు నరాలు ఉన్న యువత దేశానికి ఎంతో అవసరం అని ఎస్వోటీ అడిషనల్ డీ సీ పీ నంద్యాల నరసింహారెడ్డి అన్నారు మండల కేంద్రంలో శనివారం ఎం పీ ఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం. క్రీడలు ద్వారా యువత శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉంటారు. అంతేకాక, క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి యుతవ సన్మార్గం లో నడవాలంటే మీరే దిక్సూచిగా వ్యవహరించాలి వారి తల్లి తండ్రుల పాత్ర ఎంతో అవసరం అని అన్నారు గంజాయి, డ్రగ్స్ , ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడి నిండు ప్రాణాలు బలిచేసుకోవద్దని యువతకు సందేశం యిచ్చారు చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి, ఉదయ్ చందర్ రెడ్డి,లు మాట్లాడుతూ విద్య క్రీడా రంగాలలో యువతను ప్రోత్సహించడమే మా లక్ష్యం అని అన్నారు ముందు ముందు చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్టు వారు తెలిపారు ఈ సందర్భంగా ఈ డి సి పి నంద్యాల నరసింహారెడ్డిని, ఎస్సై నాగుల ఉపేందర్ ను చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు 22 టీములకు గాను ఫైనల్ కు చేరిన టీమ్ లు మాటూరు, మోటకొండూర్ మోటకొండూరు విజయం సాధించింది మొదటి బహుమతి 31000, రెండవ బహుమతి మాటూరు 21000 నగదు, షీల్డ్ ల బహుమతి ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ క్రీడల ఆర్గనైజర్ లు ప్రముఖ న్యాయ వాధి సామ రాజేందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి , కర్రె ప్రవీణ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి



ఆలేరు మే 3 ప్రభాతవార్త

కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, శారజీపేట ఏఈఓ నాగార్జున, రజిత, వ్యాపారి లు సముద్రాల శ్రీనివాస్, రాములు, సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఈ నెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్డేమాన్ బాలరాజు, రుద్రవీణ సరిత, బజార్ అమాలి కార్మికులు అంగిరేకుల సత్యం, నరసింహులు, గ్రామీణామాలి శిరబోయిన రామనర్సయ్య, మహేందర్ , గొరవకొండ ఆంజనేయులు, బైరపాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### నార్కట్‌పల్లిలో ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు





నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3

భారత రత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ అటల్ బీహారి వాజపేయ్ గారి శతజయంతి ఉత్సవాలల్లో భాగంగా నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌కు నల్గొండ వెళ్లే మార్గ మధ్యలో బీజేపీ నార్కట్ పల్లి మండల అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతంగా బీజేపీ మండల అధ్యక్షులుగా, జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన మేడబోయిన శ్రీనివాస్ ,నడింపల్లి శ్రవణ్ కుమార్‌లని ఆయన సన్మానించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నకిరేకంటి మొగిలైయ్య,మండల మాజీ అధ్యక్షులు కొరివి శంకర్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్ ,సీనియర్ నాయకులు పాలువాయి భాస్కర్ రావ్, రామన్న పేట మండల అధ్యక్షులు మధుకర్, బీజేవైఎమ్ ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్, వడ్డెగోని రామలింగం, నోముల నాగరాజు, బిళ్ళకంటి శ్రీకాంత్ ,నల్లగొండ నాగ రాజు, కొత్త మహేష్, పాలకూరి రమేష్, పార్ధసారధి, తిరుమలేష్ ,పావను గుండ్ల శివ, సంపత్, పుల్లెంల సాయి, బిక్కంటి గణేష్ పాల్గొన్నారు.

## నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న కుల గణన నిర్ణయం చరిత్రాత్మకమైందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీను అన్నారు. శనివారం యాదగిరి పట్టణ బిజెపి ఆధ్వర్యంలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చ శ్రీను మాట్లాడుతూ ... మోడీ ప్రభుత్వ నిర్ణయం వల్ల సామాజిక న్యాయం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ లో కుల గణన తప్పుల తడక అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని బూటకపు మాటలు మానుకోవాలని హితవు పలికారు. అన్ని సామాజిక వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ నాయకులతో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమోళి మరియు యాదగిరిగుట్ట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి భానుచందర్ గౌడ్, పట్టణ కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, యాదగిరిగుట్ట పట్టణ బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, సీనియర్ నాయకులు భోంగిరి శ్యామ్ సుందర్ , బెలిదే అశోక్ ,లెంకలపల్లి శ్రీనివాస్ ఎరుకల చైతన్య గౌడ్ ,ఆలేటి కర్ణ , ఆవుల సత్యనారాయణ ,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్,ఆకుల దేవేందర్ పట్టణ ఓబిసి శివరాత్రి శ్రీశైలం ,నల్ల వాసుదేవ రెడ్డి ,కాలూరి విజయ్ ,శివరాత్రి వంశీ ,పలువురు నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి మృతి

తుర్కపల్లి, మే 3 ప్రభాత వార్త




అదృశ్యమైన వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామంలో సంఘటన చోటు చేసుకుంది .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోపాలపురం గ్రామానికి చెందిన సాయికుమార్ ఈనెల రెండవ తేదీన కనిపించడం లేదని కుటుంబ సభ్యులు తుర్కపల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా సిద్దిపేట జిల్లా ములుగు పోలీస్ స్టేషన్ నుండి తుర్కపల్లి పోలీస్ స్టేషన్కు సమాచారం అందింది. వారి పరిధిలో సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయసుగల గుర్తు తెలియని కాలిన పురుష మృతదేహం కనుక్కోబడిందని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయం తెలియజేసినట్లు తర్వాత వారు ఆసుపత్రి మార్చరీని సందర్శించి కాలిపోయిన మృతదేహం తప్పిపోయిన సాయి కుమార్ గా గుర్తించారు. బాధితుడు సాయికుమార్ హత్యకు సంబంధించి అదనపు సమాచారం సేకరించి కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు

# యాదగిరి గుట్ట వార్త



## ప్రజా ప్రతినిధులేక ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అవస్థలు

రాజాపేట,మే 3 ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో ప్రజా ప్రతినిధులు లేకపోవడం కారణంగా ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సమస్యల మధ్య జీవనం కొనసాగిస్తున్నారని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎస్. సి. జిల్లా నాయకులు, నది జలాల సాధన సమితి కన్వీనర్ ఎర్రకోకుల జస్వంత్, బుడిగ జంగాల జిల్లా అధ్యక్షులు చింతల రాజు తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల కనీస అవసరాలు కూడా తీరడం లేదని రోజురోజుకు సమస్యలు పెరుగుతున్నాయని తాగునీటి సమస్య పరిష్కారం జరగడంలేదని అన్నారు. పారిశుద్ధం, గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఎదురవుతున్న చిన్నచిన్న సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఎర్ర గోకుల జస్వంత్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని, ఇప్పటికే పలు కారణాలవల్ల తక్కువ దిగుబడి ఎక్కువ పెట్టుబడి రైతులకు శాతంగా మారిందని మధ్య దళారీలు రైస్ మిల్లులకు నేరుగా ధాన్యం విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## మృతుని కుటుంబానికి సాయం

రాజాపేట మే 3 ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రంలోని బిర్రు చక్రపాణి మృతి చెందగా శనివారం జైశ్రీరామ్ ఫౌండేషన్ బృందం కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

ఆలేరు మే 3 ప్రభాతవార్త



వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్డెర కమిటీ సంఘం అధ్యక్షుడు వల్లపు ఉప్పలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. నేడు పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణ ముందు వడ్డే ఓజన్న విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమానికి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరవుతారని, వడ్డెర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో దండగుల యాదగిరి, పల్లపు శీను,కుమార్, వెంకటేష్, రాజు,నరేష్, తరుణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపల్

తుర్కపల్లి, మే 3 ప్రభాతవార్త



మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకునేందుకు పదో తరగతి పాసైన విద్యార్థులు అప్లై చేసుకోవాలని తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శోభారాణి కోరారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ఈనెల 5 నుండి 20వ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీసీ 40,బైపిసి 40, ఎం ఇ సి 40,సిఇసి 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి పాసైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

**.జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు**

*మోతె..మే 3 (ప్రభాత వార్త..*

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలి అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు. శనివారం మోతె మండలం లోని ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే మోతే, హుస్నే నాబాద్, మామిళ్ళగూడెం కొనుగోలు కేంద్రాలను , పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నామవారం స్టేజి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం లో తాలు, గడ్డి లేకుండా శుభ్రంగా ఉంటేనే మిల్లర్లు పెండింగ్ పెట్టకుండా దిగుమతి చేసుకుంటారని తెలిపారు.ఆకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం ను కాంటాలు వేగంగా వేసి లారీల ద్వారా ధాన్యం ఎగుమతి చేయగానే ట్యాబు ఎంట్రీ, బిల్లు లు



ట్యాగ్ వెంటనే చేయాలని సూచించారు.మోతే నుండి 3580 క్వింటాలు,మామిళ్ళగూడెం 5248 క్వింటాలు, హుస్నే నాబాద్ నుండి 3230 క్వింటాలు, నామవరం పి ఎ సి ఎస్ నుండి 9800 క్వింటాల ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎపియం వెంకయ్య,పిఎసిఎస్ సిఈఓ అనంతరెడ్డి,సెంటర్ ఇంచార్జి లు ఎస్ రామకృష్ణ, వి శ్రీనయ్య, బి శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ఐకెపి కేంద్రాల్లో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు ఎస్ మండలంలోని నిమ్మికల్ గ్రామంలో గల ఐకెపి కేంద్రాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐకెపి కేంద్రాల్లో నెల రోజుల నుండి ధాన్యం రాశులు పోసి కాంటాల కోసం రైతులు ఎదురుచూస్తున్న కాంటాలు వేసే పరిస్థితి లేదన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా అకాల వర్షాలు పడి చేతికొచ్చిన పంట తడిసి ముద్దయి రైతులకు తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఐకెపి కేంద్రాల్లో రాశులు కాంటాలు వేసే దగ్గర జాప్యం జరుగుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఐకెపి కేంద్రాల్లో గన్ని బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు. జిల్లా స్థాయి అధికారులను గన్ని బ్యాగులు సప్లై చేయాలని అడిగితే ఐకెపి కేంద్రాలకు సరిపడా బస్తాలు ఉన్నాయని ముందస్తుగానే కేంద్రాలకు సరఫరా చేస్తున్నామని చెబుతున్న మాటలకు ఆచరణకు పొంతనలేదని అన్నారు. ఐకెపి కేంద్రంలో గన్ని బ్యాగుల కొరత ఉండి కాంటాల కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారని అన్నారు. ధాన్యం బస్తాలు ఎగుమతి చేయడం కోసం లారీల కేటాయింపు సక్రమంగా లేదని అన్నారు. కాంటాలు వేసిన ధాన్యం మిల్లు మిల్లు దగ్గరికి దిగుమతి కోసం వెళితే వారం రోజులు పడుతుండడంతో రైతుల బాధ వర్ణనాతీతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం లోడు దిగుమతి చేసుకునేటప్పుడు మిల్లర్లు కొర్రీలు పెడుతూ తరుగు పేరుతో రైతులకు నష్టాన్ని కలగజేస్తున్నారని అన్నారు. మిల్లులు, లారీల కేటాయింపు బస్తాల సరఫరాలో అధికారులు నిరక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఐకెపి కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహ రావు సిపిఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య సిపిఎం నాయకులు మూల విజయ రెడ్డి,గోలి భాగ్యమ్మ రేణిగుంట్ల రవి రైతులు కాసర్ల మల్లారెడ్డి బ్రహ్మచారి,మదనచారి కోడిదల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ దరఖాస్తులకు ఆహ్వానం

*నాగారం మే 03 (ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని వసునూరు ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 2025 26 సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బల్గూరి చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ బైపిసి సిఇసి ఎంఈసి గ్రూపులలో 40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మే 5 నుండి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 26న నోటీసు బోర్డులో పెడతామని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మే 9న భీమిరెడ్డి నరసింహారెడ్డి స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

*తుంగతుర్తి . మే 3. (ప్రభాతవార్త*

సాయుధ పోరాట యోధుడు ,శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత, ఎం సి పి ఐ యు పొలిట్ బ్యూరో సభ్యులు ,ఎర్రజెండా ముద్దుబిడ్డ మాజీ ఎంపీ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఈ నెల 9 న జరిగే స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెంలో గణిక భూస్వామ్య కుటుంబం జన్మించిన బి.యన్.రెడ్డి పేద ప్రజల కోసం ఎర్ర జెండాను. చేతబట్టి పోరాటం చేశారని అన్నారు. భూమికోసం ,భుక్తి కోసం ,పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేశాడని అన్నారు. శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను ,రామన్నపేట నుండి నడికుడి వరకు సాధించిన గొప్ప పోరాట యోధులని అన్నారు. ఈనెల 9న బిఎన్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించే స్తూపావిష్కరణ సభకు ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ,స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు వామపక్ష పార్టీల నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సభకు ప్రజలు ,ప్రజాతంత్ర వాదులు ,బి ఎన్ రెడ్డి అభిమానులు ,అనుచరులు ,సహచరులు ,హాజరై స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయగలరని కోరారు. ఆయన తోపాటు ఎం సి పి ఐ యు నాయకులు రమేష్ ,పెద్ద నరసయ్య ,పవన్ ,కళ్యాణ్ ,రాములు ,నరసయ్య పాల్గొన్నారు.

# లక్ష తులసి దళార్చన

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

పునర్వసు నక్షత్రం, వైశాఖమాసం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పుట్టినరోజులు పురస్కరించుకొని శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా మాస కళ్యాణం తో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వార్లకు లక్ష తులసి దళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులుపాల్గొని శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి అష్టోత్తర పారాయణాన్ని సామూహికంగా నిర్వహించగా మందిర అర్చకులు లక్ష తులసి అర్చన పూజలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల కు పంచామృతములతో అభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రములు అలంకరింప జేసి నిర్వహించారు.జైశ్రీరామ్ అంటూ ప్రతి ఒక్కరు శ్రీ సీతారామ లక్ష్మణ స్వామి వారలను కీర్తిస్తూ అనంతరం



భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, కమిటీ సభ్యులు సోమ సుమన్,షీలా శంకర్,కక్కిరేణి విజయ్, వరగాని వెంకటేశ్వర్లు, వాస కృష్ణ, వెంపటి అప్పారావుఖి చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్యనారాయణ,జక్కుల గిరి,రావుల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలక్షన్స్

*సూర్యాపేట టౌన్, మే 3, (ప్రభాతవార్త:*

ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7, 9,15. బాల, బాలికలకు చెస్ సెలక్షన్స్ మే 4న నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ అండర్ 7,9,15 బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని



హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీ లకు పంపనున్నట్లు మరియు షీల్డ్స్,మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందిఇస్తామని మరియు ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*మోతె.. మే 3 (ప్రభాత వార్త..*

మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల యూత్ కాంగ్రెస్, మండల సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామం లోని పిఎన్ఆర్ ఫంక్షన్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి , అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. సంతోష్ రెడ్డి ని యూత్ కాంగ్రెస్ , సోషల్ మీడియా ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు , పాల్గొన్నారు.



# చలివేంద్రం ప్రారంభం

*మోతె .. మే 3 (ప్రభాత వార్త..*



మాజీ సర్పంచ్ సుర కంటి లింగారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కూతురు బొక్క పద్మజ శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట ఖమ్మం రహదారి వెంబడి ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.చలివేంద్రాన్ని బాటసారులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జీవితంలో స్థిరపడేంత వరకు సహాయం అందిస్తా

## - పదో తరగతిలో దత్త విద్యార్థిని సత్కరించిన కలెక్టర్ హన్మంతారావు

సంస్థాన్‌నారాయణపురం, మే 3 ప్రభాతవార్త



ఇచ్చిన మాట ప్రకారం జీవితంలో స్థిరపడేంత వరకు తాను దత్తత తీసుకున్న పదో తరగతి విద్యార్థి భరత్ చంద్రాచారి కుటుంబానికి అండగా ఉంటానని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతారావు అన్నారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో వెనుకబడిన విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించాలన్న లక్ష్యంతో వార్షిక పరీక్షల ముందు సంసాన్‌నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామ పరిధిలోని కంకణాలగూడెంకు చెందిన పదో తరగతి చదువుతున్న భరత్ చంద్రాచారి ఇంటికి వచ్చి వెన్నుతట్టారు. విద్యార్థి కటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన కలెక్టర్ పదో తరగతి పూర్తి అయ్యేంత వరకు తనవంతు సహాయం చేస్తానని బరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించారు. దీన్ని ఆసరా చేసుకుని ఇటీవల ప్రకటించిన వార్షిక ఫలితాల్లో భరత్‌చంద్రాచారి 73 శాతం మార్కులతో ప్రతిభ చాటుకున్నారు. స్వచంగా కలెక్టర్ ఫోన్ చేసి రెండు రోజుల్లో మీ ఇంటికి వస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా శనివారం భరత్ ఇంటికి వచ్చి షాలువా కప్పి అభినందించారు. విద్యార్థితో పాటు ఆయన తల్లి విజయలక్ష్మిని సైతం సన్మానించారు. నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, రూ.5 వేల నగదును సైతం అందించి మరోసారి మానవత్వాన్ని కలెక్టర్ చాటుకున్నారు. భవిష్యత్తులో సైతం విద్యార్థి స్థిరపడేంత వరకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి నెల ఒకరోజు మీ ఇంటికి వచ్చి సరుకులు, సహాయం అందిస్తామన్నారు. నీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనకు ఫోన్ చేసి చెప్పాలన్నారు. చదువుల విషయంలో ఎలాంటి సహాయం కావాలన్న తాను స్పందించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థి, ఆయన తల్లి మాట్లాడుతూ తమ జీవితాంతం కలెక్టర్ హన్మంతరావుకు రుణపడి ఉంటామన్నారు. ఆయన సహకారంతోనే తమ కుమారుడు ఉత్తమ ఫలితాలను సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## కలెక్టర్ హన్మంతారావు

సంస్థాన్‌నారాయణపురం, మే 3 ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యంను చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఎలాంటి అపోహాలకు పోకుండా దళారులను ఆశ్రయించి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ హన్మంతారావు అన్నారు. సంస్థాన్‌నారాయణపురంలోని గుడిమల్కాపురం గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన శనివారం సందర్శించి పరిశీలించారు. రైతులతో ముచ్చటించారు. వారికి కల్పించిన ఏర్పాట్లు, సదుపాయాలు, కాంటాలు జరుగుతున్న తీరు తెన్నులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న తరుణంలో కాంటాలను వేగవంతంగా చేపట్టాలని, తూకాలు అయిన వెంటనే ధాన్యంను కేటాయించిన మిల్లర్లకు తరలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ల్యాబ్ ఎంట్రీలు సకాలంలో చేయాలన్నారు. ఎట్టి పరిస్థితల్లో రైతులు నష్టపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, కేంద్రం నిర్వాహకులు తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు

..మోతె..మే 3 ప్రభాత వార్త..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం తగదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ ్మ అన్నారు.శనివారం మోతే మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి ఎక్కడ కూడా చెప్పిన మాట ప్రకారం ఇండ్లు ఇవ్వడం లేదని అన్నారు.గతంలో ప్రజా పాలన గ్రామసభలలో అర్హుల జాబితా చాంతాడంత ప్రకటించి ఇండ్లు ఇచ్చే నాటికి గ్రామానికి కేవలం 10 నుండి 20 మంది వరకు మాత్రమే ఇల్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని ప్రకటించి నేడు అనర్హులకు కూడా ఇండ్ల లిస్టులో పేర్లు ఎంపిక అవుతున్నాయని అన్నారు.ఒంటరి మహిళలకు,నిరపేదలకు ఇండ్ల ఎంపికలు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి నేడు వారిని విస్మరించారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్న వారికి అర్హతతో సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు.నిరుపేదలైన ప్రజలకు ఇల్లు రాలేదని అడిగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాదు కదా అందుకే రావడం లేదని అంటున్నారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చెప్పిందే విధంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అనర్హులను ఎంపిక చేస్తున్నారని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. గతంలో గృహలక్ష్మి ్మ పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో చెలగాటమాడుతూ తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలు రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు లేని ఎడల ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు మండల నాయకులు దోసపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, ఎడమ పద్మ,ఉదయం, లీల సుందరి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ వేడుకలు

చౌటుప్పల్, మే 3 ప్రభాతవార్త



ఐఎన్‌టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం చౌటుప్పల్‌లో ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించిన అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ రామచంద్రం కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. కార్మికుల సంక్షేమమే లక్షయంగా ఐఎన్‌టియుసి నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ్గస్వామి, చామట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్‌పాషా, మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్‌కుమార్, చిరు వ్యాపారుల సంఘం ఐఎన్‌టియుసి అధ్యక్షులు బోదుల యాదయ్య, బండమీది ఎల్లయ్య, బోయ మల్లేశం, సాతిరి రమేష్‌బాబు, బోయ సతీష్, ఎండి.హజీ, వినోద్, బాలరాజు, శోభన్ తదితరులున్నారు.

## హెచ్‌ఎండిఎ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు

చౌటుప్పల్, మే 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో హెచ్‌ఎండిఎ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య శనివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాటత్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహాకారంతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నియోజవకర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, ఎండి.కరీం, పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన రవికుమార్, లందగిరి బీమయ్య, గుండెబోయిన నర్సింహా, ఐలయ్య, పాశం శ్రీను, లందగిరి యాదయ్య, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, రేఖ మల్లేశం, ఎజాజ్‌పాషా, ఆముదాల సత్యనారాయణ, పాలెం సుమన్‌గౌడ్, దొమ్మాటి దయాకర్‌రెడ్డి, గోపనబోయిన మహేష్, తదితరులున్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల రికవరీ.. అందజేత

సంస్థాన్‌నారాయణపురం, మే 3 ప్రభాతవార్త



నంస్థాన్‌నారాయణపురం మండలంలో ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సిఈఐఆర్‌లో ట్రాకింగ్ చేసి తిరిగి 11 సెల్‌ఫోన్లను రికవరీ చేశారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్లను శనివారం నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ జగన్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి తిరిగి అప్పగించారు.

# షోకాజ్ నోటీసులు జారీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నకిలీ డాక్టర్ల వ్యవహారంపై వచ్చిన ఆరోపణలు, కథనాల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేశారు.జిల్లావైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కోటాచలం ఆసుపత్రుల పై విచారణకు మూడుబృందాలుగా విభజించి తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో వార్తా కథనాప్ర చురితమైన ప్రైవేట్ ఆపిల్ స్కానింగ్ సెంటర్, శ్రీ కృష్ణ హాస్పిటల్, శ్రీ సాయి గణేశ్ మల్టీస్పెషాలిటీహాస్పిటల్, శరత్ కార్డియాక్ సెంటర్ ఆసుపత్రుల పని తీరుపై నాలుగు ఆసుపత్రుల యజమాన్యులకు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నియనిబంధనలను అనుసరించి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.వీరికి ఏడు రోజువ్యవధిలోపు సరైన వివరణ, ధ్రువపత్రాలు సమర్పించని యెడల వారి యొక్క ఆసుపత్రురిజిస్టేషన్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం రద్దు చేయబడుతుంది డాక్టర్ కోటాచలం అన్నారు.జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేయుటకు మూడు బృందాలుగావిభజించి, తనిఖీలు నిర్వహించి స్పష్టమైన ధ్రువపత్రాలు కలిగిన ఉన్న వారికి మాత్రమేఆసుపత్రి రిజిస్ట్రేషన్ ఇవ్వబడుతుందని,కొనసాగబడు తోందన్నారు. ప్రైవేట్ఆసుపత్రులలో యజమాన్యం మారిన వైద్యాదికారి సిబ్బంది మారిన జిల్లా వైద్యారోగ్యశాఖకు తగిన స్పష్టమైన ధ్రువ పత్రాలు సమర్పించాలని ఆదేశించినట్లు డాక్టర్ కోటాచలం తెలిపారు.

# పాప్య నాయక్ మృతి బాధాకరం

దేవరకొండ , ఏప్రిల్ 03, ప్రభాతవార్త:



మండలంలోని బొల్లిగుట్ట తండా కు చెందిన మాజీ వార్డు సభ్యులు దేవోజి తండ్రి పాప్య నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు . శనివారం పాప్య నాయక్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. అనంతరం పాప్య నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట శితిదిళీ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ సుభాష్, గ్రామశాఖ అధ్యక్షులు నేనావత్ కళ్యాణ్ నాయక్ , నేనావత్ నాగార్జున నాయక్ , రమావత్ తులసీరామ్, వడ్త్యా బాలు , సామ్య నాయక్ , సంజీవ నాయక్, నగేష్ నాయక్ , తదితరులు ఉన్నారు

# విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

## డాక్టర్ నాగబండి విద్యాసాగర్.

పరకాల మే 3 (ప్రభాత వార్త)




విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని డాక్టర్ నాగబండి విద్యాసాగర్ పేర్కొన్నారు.సాధన ఐడియల్ సొసైటీ మరియు శ్రీ అక్షర కంప్యూటర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 40 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలోని వి వి ఆర్ కాంప్లెక్స్ లో పొగాకుల రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగబండి విద్యాసాగర్, ఆహ్వానితులుగా పెరుమాండ్ల లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగబండ విద్యాసాగర్ మాట్లాడుతూ, మారుతున్న పోటీ ప్రపంచంతో విద్యార్థులు పోటీపడాలంటే విద్య తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించాలని, కంప్యూటర్ పరిజ్ఞానము విద్యార్థులకు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు, సాధన ఐడియా సొసైటీ "సమాజంలో ఎవరికైతే సహాయ సహకారాలు అవసరమో, వారిని గుర్తించి,వారి శ్రేయస్సుకై పలు శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని అభినందించారు.అనంతరం సాధన ఐడియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రవి మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి సాధన ఐడియల్ సొసైటీ పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తావించారు. రక్తదాన శిబిరాలు, వన మహోత్సవం, ఉచిత ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమాలు, రంగవల్లిక పోటీలు, మహిళలకు కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ వర్క్ లో శిక్షణ, బాలలకు ప్రతిభాపాటల పోటీలు లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు .ఈ సంవత్సరం వేసవిలో విద్యార్థులకు కంప్యూటర్ నైపుణ్యాలు పెంపొందించుకునే విధంగా 40 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. .శ్రీ అక్షర కంప్యూటర్స్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ మాట్లాడుతూ అక్షరాస్యతతో పాటు కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థులకు అవసరమని, ఈ కార్యక్రమాన్ని సాధన సొసైటీతో కలిసి 25 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతిభ గల బీద విద్యార్థులకు నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ బోధకులు బి అనుదీప్, సాధన ఐడియల్ సొసైటీ ఆర్థిక కార్యదర్శి సుద్దాల రంజిత్, కార్యవర్గ సభ్యులు పల్నాటి రాజేందర్, సభ్యులు నడిగొట్టు శంకర్, కడివెండి ప్రభాకర్, కొడకండ్ల శ్రీనివాస్, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేంద్రం నిర్ణయం.. రాహుల్ గాంధీ విజయం

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్

పరకాల మే 3 (ప్రభాత వార్త)

దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విజయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చెయ్యాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. దేశంలో చేపట్టే కులగణనలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ గా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరిస్తున్న విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేపట్టి తీరుతామని తమ అధి నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారని చెప్పారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్లడంతో కేంద్రం దిగివచ్చి కులగణన చేస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల సమయంలో కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధాని మోది ఇప్పుడు కులగణనపై నిర్ణయం తీసుకున్నారంటే అది తమ నాయకుడు రాహుల్ గాంధీ విజయమని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన లోప భూయిష్టంగా ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఆబ్కారీ అధికారుల దాడులు

పరకాల మే 3 (ప్రభాత వార్త)

గుడుంబా స్థావరాలపై శని వారం ఆబ్కారీ అధికారుల దాడులు దాడులు నిర్వహించారు. పరకాల ఆబ్కారీ సీఐ తాతాజీ కథనం ప్రకారం నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన సున్నపు రాజేందర్ వద్ద గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన 800లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అలాగే పరకాల శివారులో రూట్ వాచ్ నిర్వహించి రేగొండ మండలం రామన్నగూడెం నుండి పరకాల కు గుడుంబా రవాణా చేస్తున్న , 15 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.పరారీలో ఉన్న ఆజిమిరా శివ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సిఐ తాతాజీ మాట్లాడుతూ గ్రామాల్లో బెల్లం రవాణా చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. అదే విధంగా గుడుంబా కాసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని నాటు సారా అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా నివారణపై స్థానికులు అవగాహనా కల్పిస్తున్నామన్నారు.ఈ దాడుల్లో ఎస్ ఐ సులోచన, జ్యోతి ,సిబ్బంది లక్ష్మణ చారి, సమ్మయ్య, విజయకుమార్, దిలీప్, సత్తయ్యలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నాయిని ని కలిసిన హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజు

మే 3, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :



హౌంసిగ్ బోర్డు కాలనీ ప్రత్యక్ష ఎన్నికలలో నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కొండ నాగరాజు, జనరల్ సెక్రటరీ గా గంగుల వినోద, కోశాధికారి గా శ్రీ దిబీ రవి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నాయిని వారిని అభినందించారు. ఈ సందర్భంగా కొండ నాగరాజు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమస్యలు పరిష్కరించుటకు ఎమ్మెల్యే సహకారం కోరగా తప్పకుండా కాలనీ సమస్యలు పరిష్కరిస్తారని ఎమ్మెల్యే నాయిని హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజుకు హౌసింగ్ బోర్డ్ కమిటీకి భరోసా ఇచ్చారు. అనంతరం కొండ నాగరాజు హౌంజిగ్ బోర్డు అంగన్వాడీ కేంద్రం నకు విచ్చేసిన సందర్భంగా అంగన్వాడి సభ్యులు హౌసింగ్ బోర్డ్ అధ్యక్షుడు కొండ నాగరాజుని హౌసింగ్ బోర్డ్ కమిటీని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ నాగరాజు మాట్లాడుతూ అంగన్వాడీ సేవలు మరియు ఆరోగ్య సేవలు హౌంజిగ్ బోర్డు కాలనీ ప్రజలకు పూర్తి స్థాయిలో అందించాలని, ఏమైనా సమస్యలు ఉన్న త్వరలోనే అందరూ సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరించుకోదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పి సరస్వతీ, హెల్త్ సూపర్ వైజర్ గోవర్ధన్, ఏఎన్ఎం సరోజ, హెల్పర్ స్వప్న, ఆశలు విజయ, ఉమా, సంధ్యా పాల్గొన్నారు. .

# కేంద్రం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## ప్రజా సంఘాల డిమాండ్

.శాయంపేట,మే 3, (ప్రభాతవార్త)


కేంద్రం మావోయిస్టులతో ప్రజాస్వామ్యబద్ధంగా శాంతి చర్చలు జరపాలని శాయంపేట మండల ప్రజాసంఘాల నాయకులు వంగర సాంబయ్య,చింతల భాస్కర్,అంకేశ్వరపు ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకరులతూ మాట్లాడుతూ నక్సలైట్లను,శాంతి భద్రతలు దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రజాస్వామ్యంలో మనిషి జీవించే హక్కును కాపాడాలని పేర్కొన్నారు.ఈ దేశంలో మూలవాసులైన ఆదివాసీలను అడవి నుండి బయటకు పంపే ప్రయత్నంలో మావోయిస్టుల పేరుతో మారణహోమం సృష్టించడం సరికాదని మండిపడ్డారు.గత ప్రభుత్వాలు ఆదివాసీల సంక్షేమం కోసం ఎన్నో అడవి హక్కుల చట్టాలను తీసుకొస్తే వాటిని బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కి ఆదివాసులపై యుద్ధాన్ని ప్రకటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతాలలో పోలీసులు వికృతి చర్యలకు పాల్పడుతున్నారని అటవీ భూములను,ఖనిజ సంపదను సంపన్నులకు దోచిపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మావోయిస్టు సమస్యను సామాజికపరమైన సమస్యగా గుర్తించి అసమానతలు తగ్గించి ప్రజలంతా ఒక్కటే అన్న భావనను తీసుకు వచ్చినప్పుడు ఆ సమస్యకు నిజమైన పరిష్కారం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. వెంటనే ప్రభుత్వం మావోయిస్టులు శాంతి చర్చలకు పూనుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్త పడాలి

## ప్రజలకు అవగాహన కల్పించాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట).*

జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటన తెలిపారు. వేసవిలో ప్రజలు ఎండ తీవ్రత తో వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ వివరించారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి చారి సాయంత్రం 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో వేసవి తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువగా ప్రచారం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు త్రాగాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.



## వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

*నల్గొండ. ప్రభాతవార్త .మే 03*

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ఎవరు వడదెబ్బకు గురికాకుండా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయదగినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు వడదెబ్బకు గురి కాక ుండా జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ ధరించడం, తలకు తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయవద్దని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో మంచి నీరు, మజ్జిగ, పళ్ళ రసాల వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, నీటిని ఎక్కువగా తీసుకోవాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని భుజించాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించాలని చెప్పారు. త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేడిమి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం వేళల్లోనే పనులు చేసేలా చూడాలని, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటిని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశి ంచారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పి. హెచ్. సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.



## నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మే 4 న ఆదివారం నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్) అండర్ గ్రాడ్యుయేషన్ 2025 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం నీట్ పరీక్ష కేంద్రాలైన దూరాజ్ పల్లి లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ,కళాశాల, ఇమంపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్, జూనియర్ కళాశాల ఇమంపేట అలాగే సూర్యాపేట పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల లలో ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 పరీక్ష కేంద్రాలలో 890 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్ష 2025 మే 4 ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00గంటల వరకు జరుగుతుందని అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకుంటున్నందున ఉదయం 11:00 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మధ్యాహ్నం 1:30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రాల గేట్లను మూసి వేయటం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు లో ఉన్న సూచనలు తప్పకుండా పాటించాలని, అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వెళ్ళేటప్పుడు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కోసం ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డు లాంటి ఎదో ఒక్క గుర్తింపు కార్డు తీసుకొని రావాలని రీసెంట్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, పోస్ట్ కార్డు సైజ్ ఫొటో తీసుకొనిరావాలని తెలిపారు. ఆభరణాలు, ఫుల్ హ్యాండ్ షర్ట్స్, బూట్లు ఉంటే పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదని జామెట్రిక్ బాక్స్ లు, మొబైల్ ఫోన్స్, బ్లు టూత్, వాలేట్, రిస్ట్ వాచ్, పెన్ను, వాటర్ బాటిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ అనుమతి లేదని, అభ్యర్థులకి పెన్ను పరీక్ష కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అధికారులు అందరు సమన్వయము చేసుకుంటూ నీట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పరీక్ష సమయంలో అన్ని పరీక్ష కేంద్రాలకు విద్యుత్ అంతరాయము లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారని, త్రాగునీరు, హెల్త్ సెంటర్ ఏర్పాట్లు చేస్తున్నట్లు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఏమైనా అభ్యర్థులకి సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1433 ఫోన్ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో ఎ ఎస్పి నాగేశ్వరావు, ఆర్డీఓ వేణుమాధవరావు, తహాసీల్దార్లు శ్యాం సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ జయలత, సెంటర్ సూపర్ టిడెంట్లు రమేష్, పద్మ, వినోద, యాదయ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్లచెరువు మే 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు, సుదర్శన హోమము లు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచ ార్యులు, మోహా నకృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు, చెట్లూరి వా సుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కొండగడప లో ధ్వజస్తంభం ప్రతిష్టించిన ఎమ్మెల్యే సామెల్

*మోత్కూర్ మే 3 ప్రభాతవార్త*



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బొడ్రాయి పండుగ మహోత్సవంలో పాల్గొని ధ్వజస్తంభాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శనివారం ప్రతిష్టించారు. ఈకార్యక్రమంలోతిశి।దీదిమాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ ్మనరసింహ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఎర్రవెల్లి యాదమ్మ యాదయ్య, లెంకల సుజాత వేణు, కస్తూరి వీరాస్వామి, తొంట యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్నాథ్, మలిపెద్ది మల్లారెడ్డి, బాలరాజు, మందుల సురేష్, గుండు శ్రీను, అన్నెపు నర్సింహా, సుంకిశాల అనిల్, శేఖరా చారి ు పాల్గొన్నారు

## క్షయవ్యాధి గ్రస్తులకు పోషక ఆహారముల కిట్లు పంపిణీ

*మేళ్లచెరువు మే 3 ప్రభాతవార్త*

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం క్షయవ్యాధి గ్రస్తులకు (టి.బి) వివిధ రకాల పోషకాహారముల కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ టి.బి పేషెంట్లు ప్రతినిత్యం క్రమతప ్పకుండా మందులు వాడుతూ పోషకాహారములను తీసుకున్న వారు వేగంగా కోలుకుంటారని పూర్తికాలం మందులు వాడి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. వైద్యశాఖ టి.బి.పేషెంట్లకు ఉచితంగా మందులు, పోషకాహారము లు అందజేస్తున్నామని, వ్యాధిగ్రస్తులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూపర్‌వైజర్ రాజకుమార్, టి.బి.నోడల్ అధికారి బందెల రాములు, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసరెడ్డి, ఫార్మసిస్ట్ అధికారి రాజేష్‌తోపాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, క్షయవ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

